ప్రజాశక్తి
బుధవారం 17 సెప్టెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

జీఎస్‌టి తగ్గింపుతో ధరలు దిగేనా?

నిత్యావసర వస్తువుల ధరలపై సర్వత్రా ఆసక్తి - 22 నుంచి కొనుగోళ్లు పెరిగేలా వ్యాపారుల వ్యూహం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిఎస్‌టి (వస్తు సేవల పన్ను) భారంతో ఎనిమిదేళ్లుగా నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా పెరిగాయి. పలు రకాల నిత్యావసర వస్తువులపై ప్రస్తుతం 18 శాతం జిఎస్‌టి వసూలు చేస్తున్నారు. దీనిని ఈనెల 22 నుంచి ఐదు శాతానికి తగ్గించనున్న నేపథ్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఏయే వస్తువులపై ధరలు తగ్గనున్నాయి? ఏయే వస్తువుల ధరలు ధరలు యథాతథంగా కొనసాగనున్నాయి? అనే అశంపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. విలాస వస్తువులపై జిఎస్‌టి తగ్గించిన తరువాత కొనుగోలుకు వినియోగదారులు ఆసిక్తి కనబరుస్తున్నారు. జిఎస్‌టి టారీఫ్ తగ్గింపు ప్రకటన తరువాత వ్యాపార లావాదేవీలల్లో స్తబ్దత ఏర్పడింది. కొన్ని వస్తువులపై ఒకేసారి 13 శాతం వరకు ధరలు తగ్గనున్న నేపథ్యంలో ఈనెల 5వ తేదీ నుంచి వివిధ రకాల వస్తువుల లావాదేవీల్లో మందగమనం కొనసాగుతోంది.

జిఎస్‌టి తగ్గిన తరువాత వస్తువుల కొనుగోలుకు వినియోగదారులు ఆసక్తి చూపుతున్నారని వ్యాపార వర్గాలు తెలిపారు. ఈ నెల 22 నుంచి భారీ లావాదేవీలకు పేరెన్నికగన్న కంపెనీలన్ని వ్యూహరచన చేస్తున్నారు. ఇప్పటికే అమలులో ఉన్న జిఎస్‌టి స్థానంలో కొత్త ధరలతో భారీ వ్యాపారానికి కంపెనీలు పలు ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. దసరా నేపథ్యంలో భారీ ఆఫర్లతో వ్యాపార లావాదేవీలు కొనసాగించేందుకు వ్యూహరచన చేస్తున్నాయి. ఈమేరకు ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మింత్ర పోర్టర్లు భారీ ఆఫర్లు ప్రకటింంచాయి. ఈ ఆఫర్ల కోసం యువత ఎదురుచూస్తున్నారు. ప్రధానంగా ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్, మోటారు

వాహనాలు, విద్యుత్ వాహనాల ధరలు తగ్గనున్నాయి. అలాగే పలు నిత్యావసర వస్తువులపై పన్ను 18 నుంచి 5 శాతానికి తగ్గింపు వల్ల ధరలు ఏమేరకు తగ్గుతాయన్నదీ ఇంకా స్పష్టత రాలేదు. హోటళ్లు, రెస్టారెంట్లులో కూడా వినియోగదారులపై జిఎస్‌టి భారం తగ్గించిన తరువాత ఎంత వసూలు చేస్తారన్న అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది.

ప్రధానంగా నిత్యావసర వస్తువులతో పాటు తలనూనె, షాంపూ, సబ్బులు, టూత్‌పేస్ట్, టూత్ బ్రష్, షేవింగ్ క్రీమ్‌పై తదితర వస్తువులపై జిఎస్‌టి 18 నుంచి 5 శాతం తగ్గింపు వల్ల ఎంత వరకు ధరలు తగ్గుతాయన్నదీ చర్చనీయాంశంగా మారింది. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ 12 నుంచి 5 శాతానికి తగ్గింపు అమలులోకి రానుంది. ట్రాక్టర్లు, స్పెసిఫైడ్ బయో పెస్టిసైడ్స్ మైక్రో న్యూట్రియంట్స్, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ, స్ప్రింక్లర్లు, పలు పాల ఉత్పత్తుల్కైన వెన్న, నెయ్యి, మజ్జిగ, ప్రీ ప్యాకేజ్డ్ నమ్‌కీన్, భుజియా, మిక్చర్, వంట సామాగ్రి, పాల సీసాలు, డైపర్లు, కుట్టు మిషన్లు, పలు వైద్య పరికరాలు, మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, డయాగ్నోస్టిక్ కిట్లు, గ్లూకోమీటర్‌చ, కళ్లజోళ్లపై జీఎస్టీ 12 నుంచి 5 శాతానికి తగ్గించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది.

ట్రాక్టర్ టైర్లు, విడిభాగాలు, థర్మామీటర్‌పై జీఎస్టీ 18 నుంచి 5 శాతానికి తగ్గించారు. హస్తకళా ఉత్పత్తులు, పాలరాయి, గ్రాన్కైట్ దిమ్మెలు, విద్యుత్ వాహనాలటట జీఎస్టీ 5 శాతం అమలు చేయనున్నారు. పెట్రో ఉత్పత్తులు, వాహనాలు, పెట్రోల్, హైబ్రిడ్ పెట్రోల్, ఎల్పీజీ, 1200 సీసీ లోపు సీఎన్‌జీ కార్లు, డీజిల్, 1500 సీసీ లోపు డీజిల్ హైబ్రిడ్ కార్లు, త్రిచక్ర వాహనాలు, 350 సీసీ వరకు మోటార్ సైకిళ్లు, రవాణా కోసం వాడే మోటార్ వాహనాలపై జీఎస్టీ 28 నుంచి 18 శాతానికి తగ్గింపు వల్ల కూడా ధరలు భారీగా తగ్గనున్నాయి. దీంతో అనేక రకాల వస్తువులు ఈనెల 22 నుంచి కొనుగోలులో ఎంత వరకు పెరుగుతుంది? ప్రభుత్వానికి తగ్గే ఆదాయం ఎంత? అనే అంశాలపై అధ్యయనం జరుగుతుందని జిఎస్‌టి అధికారి ఒకరు వ్యాఖ్యానించారు.

వినుకొండలో కాన్పు.. జిజిహెచ్‌లో మృతి..

ఆస్పత్రి ఎదుట ఆందోళన - పోలీసుల మధ్యవర్తిత్వంతో రాజీ

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఏడ్రోజుల క్రితం ప్రసవించిన బాలింత గుంటూరులోని ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. కాన్పు సమయంలో వైద్యం వికటించడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిదంని మృతురాలి కుటుంబీకులు, బంధువులు మంగళవారం రాత్రి వినుకొండలోని ప్రైవేటు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి బాధితులను స్టేషన్ వద్దకు తీసుకెళ్లగా 7 గంటల నుండి 9 గంటల వరకూ చర్చించారు. ఆస్పత్రి యాజమాన్యం, మృతురాలి కుటుంబీకులతో పోలీసులు మాట్లాడి రాజీ కుదిర్చారు. అసలేం జరిగింద నేదానిపై మృతురాలి కుటుంబీకులు మాట్లా డుతూ.. ఈపూరు మండలం కొచ్చర్ల గ్రామానికి చెందిన నందిని (20)కి గుంటూరుకు చెందిన శివతో వివాహమైంది. తొలికాన్పు కోసం పుట్టింటికి వచ్చిన నందిని వారం కిందట వినుకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రసవించింది. అయితే మూత్ర విసర్జన బ్లాక్ వద్ద రంధ్రం పడి బాలింత పరిస్థితి విషయమించడంతో జిజిహెచ్‌కు తరలించారు. ఆరు రోజులుగా చికిత్స పొందుతున్న ఆమె మంగళవారం మృతి చెందారు.

8లో

చర్చాగోష్టిలో మాట్లాడుతున్న డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

నిందితుల వద్ద స్వాధీనం చేసుకున్న వాహనాలు

ఖరీదైన వాహనాలే లక్ష్యంగా..

- చోరీలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు
- 15 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-ఈపూరు

ఖరీదైన ద్విచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు ఎ.ముప్పాళ్ల రోడ్డులోని గోపువారిపాలెం జంక్షన్ వద్ద మంగళవారం అరెస్టు చేశారు. వారి నుండి 15 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వివరాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో డిఎస్పీ ఎం.హనుమంతరావు వెల్లడించారు.. నరసరావుపేట పట్టణంలోని వరవకట్ట ప్రాంతానికి చెందిన షేక్ అష్రఫ్, షేక్ జమీర్ మీరావాలి, రొంపిచర్ల మండలం కుంకులగంట 2లో

నిధులొచ్చినా గతుకుల రోడ్లే!

- అధ్వానంగా నందివెలుగు-గుంటూరు రోడ్డు
- తరచూ ప్రమాదాల బారిన పడుతున్న ప్రయాణికులు

ప్రజాశక్తి - తెనాలి

ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్‌కు అనుగుణంగా రోడ్లు లేవు. వాహనాల సంఖ్యతోపాటు రాకపోకలు విపరీతంగా పెరిగినా రోడ్ల నిర్మాణం మాత్రం జరగలేదు. దీంతో ఉన్న పాత రోడ్లు వర్షాలకు, భారీ వాహనాల తీవ్రతకు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఎక్కడపడితే అక్కడ గుంతలు పడ్డాయి. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు మాత్రం చేయడం లేదు. నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారుతున్న నందివెలుగు గుంటూరు ఆర్ అండ్ బి రోడ్డు పరిస్థితి ఈ విధంగా ఉంది.

నందివెలుగు-గుంటూరు ఆర్ అండ్ బి రోడ్డు దుర్భరంగా ఉంది. నందివెలుగు గురించి హాఫ్‌పేట వరకు ప్రయాణికులు నానా అగచాట్లు పడుతున్నారు. మార్గంలో 2లో

కొలకలూరు మంచినీటి బావి కూడలిలో పూర్తిగా దెబ్బతిన్న రోడ్డు.. జూబ్లి స్కూల్ వద్ద స్పీడ్ బ్రేకర్ పక్కనే ఏర్పడిన భారీ గుంతలు

సాగర్ 14 గేట్ల ద్వారా నీటి విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఎగువన కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి వరద ప్రవాహం పెరగటంతో మంగళవారం నాగార్జున సాగర్ ప్రాజెక్టు 14 క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం 6 గేట్లను ఎత్తగా సాయంత్రానికి వరద ప్రవాహం ఒక్కసారిగా పెరగటంతో మరో 8 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 1,11,048 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ఈ సీజన్లో గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేయడం ఇది 4వ సారి. నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 588.40 అడుగులవద్ద వుంది. డ్యామ్ 2లో

సైబర్ నేరాలు పెరుగుతున్నాయ్

- అధికారులకు సిఎం హెచ్చరిక
- ముగిసిన కలెక్టర్ల సదస్సు

సదస్సులో గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజలకు ఇబ్బంది కల్పించకుండా అధికారులు వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. సోమ, మంగళవారాల్లో వెలగపూడి సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సు మంగళవారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా ముగింపు సమావేశంలో జిల్లా ఎస్పిలు, కలెక్టర్లతో కలిపి శాంతి భద్రతలపై సిఎం సమీక్ష చేశారు. గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీ, ఎస్పి వకుల్ జిందాల్, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పి డి.కృష్ణారావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సాధారణ నేరాలు నాలుగు శాతం తగ్గినా సైబర్ నేరాలు 16శాతం పెరిగాయని సిఎం వ్యాఖ్యానించారు. అత్యుత్తమ వనీతీరు టెక్నాలజీ, ఇన్నోవేషన్లను అమలు చేయటం పోలీస్ శాఖలో చాలా కీలకంగా వ్యవహరించాలన్నారు. యూరియా అంశంలో కొందరు కావాలనే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని కొరత ఉందని వదంతులు సష్టించి శాంతిభద్రతల సమస్య తీసుకురావాలనే ప్రయత్నం జరిగిందన్నారు. అమెరికా నుంచి 750కి పైగా తప్పుడు పోస్టులు పెట్టారన్నారు. రైతులు-ప్రభుత్వం మధ్య వివాదం సష్టించే ప్రయత్నం చేశారని ఇటువంటి ప్రయత్నాలను అడ్డుకోవాలన్నారు. డ్రగ్స్ నివారణపై ఇంకా ప్రచారం పెంచాలన్నారు. గంజాయి వినియోగం అరికట్టేలా మరింత ఫోకస్ పెట్టాలని, గంజాయి రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టేలా నిఘా పెంచాలన్నారు. డ్రగ్స్ ను ఓవర్ నైట్ నియంత్రించాం అనుకోవటం సరికాదని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగాలన్నారు. సీసీటీవీ కెమెరాలు భద్రతా పర్యవేక్షణకు ఉపయోగించాలన్నారు. నియంత్రణ లేకపోవటం వల్లే 90 శాతం మేర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. సైబర్ క్రైమ్ లో ప్రజలు నెలకు రూ.30 కోట్ల మేర కోల్పోతున్నారని తెలిపారు. క్రైమ్ జరిగిన తర్వాత ఎంత సమయంలోగా ఘటనా స్థలికి వెళ్లగలుగుతున్నారు? క్రైమ్ సీన్ ప్రొటెక్షన్ ఎలా జరుగుతోందన్నదే ముఖ్యమని ఆయన వ్యాఖ్యానించారు. క్రైమ్ సీన్ సైట్ ను డిస్ట్రాయ్ చేయటం పెద్ద నేరం, మాజీ మంత్రి వివేకా హత్యకేసు అతిపెద్ద ఘటన అని ఒక సీఐ దగ్గరుండి రక్తం కడిగించటం ఏమిటి? అని ప్రశ్నించారు. అప్పట్లో ఆ వివరాలను ఎవరూ నా నోటీసుకు తేలేకపోయారన్నారు.ఇంటెలిజెన్స్ నిఘా మరింతగా పెరగాలి. టూరిజం రావాలి అంటే భద్రత ఉండాలన్నారు.

చావలి సునీల్‌కు స్వాగతం పలుకుతున్న అధికారులు

నాగార్జున కొండను సందర్శించిన ఆర్టీఐ కమిషనర్

ప్రజాశక్తి - విజయపురిసౌత్

పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండను రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్ చావలి సునీల్ మంగళవారం సందర్శించారు. కొండలోని మ్యూజియంలో బుద్ధుని ప్రతిమలు, రాతి పని ముట్లు, మట్టి కుండలు, 9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహాస్తూపం,అశ్వమేధశాల, స్నానాల ఘట్టును,బోధి వృక్షాన్ని సందర్శించారు. అనంతరం సాగర్ డ్యామ్‌ను తిలకించారు. సివిల్ సప్లయిస్ డిటి బాషా, డిప్యూటీ తహశీల్దార్ వాణి, ఆర్ఐ అనిల్ కుమార్, విఆర్ఒ రవి కుమార్ తదితరులు ఉన్నారు.

సాగర్ 14 గేట్ల ద్వారా నీటి విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 307.2834 టీఎంసీల నిల్వ ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,048 క్యూసెక్కులను, కుడి కాల్వ ద్వారా 9500 క్యూసెక్కులను, ఎడమ కాల్వ ద్వారా 6022 క్యూసెక్కులను, ఎస్ఎల్‌బిసి ద్వారా 2400 క్యూసెక్కులను, లో లెవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కులను, మొత్తంగా రిజర్వాయర్ నుండి 1,62,328 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ, ఇతర పోలీసు అధికారులు... వెనక ముసుగుల్లో నిందితులు

ఖరీదైన వాహనాలే లక్ష్యంగా..

(మొదటి పేజీ తరువాయి)

గ్రామానికి చెందిన మేదరమెట్ల గణేష్, నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన షేక్ సల్మాన్ అనే నలుగురూ కలిసి ముఠాగా ఏర్పడ్డారు. మార్కెట్లో ఖరీదైన ద్విచక్ర వాహనాలను (బుల్లెట్, యూనికార్న్) లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలోనూ చోరీలు చేసి ఆరు బుల్లెట్ వాహనాలు, మూడు యూనికార్న్ బైకులు, ఐదు స్కూటీలు, ఒక ప్లైన్ వాహనాలను దొంగిలించారు. వాటిని వేర్వేరు ప్రాంతాల్లో అమ్ముకుని, ఆ డబ్బుతో జల్సాలు చేస్తున్నారు. వీరు గతంలోనూ పలు నేరాల్లో నిందితులుగా ఉన్నారు. షేక్ అష్రఫ్‌పై 17 కేసులు, షేక్ జమీర్ మీరావలిపై 4 కేసులు, మేదరమెట్ల గణేష్‌పై 12 కేసులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నరసరావుపేటకు చెందిన ఉపాధ్యాయుడు పొట్టిసిరి తిరుపతిరావు తన రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్‌పై గతనెల 8న ఈపూరు మండలం ఊడిజర్ల గ్రామానికి ఓ ఫంక్షన్‌కోసం వెళ్లారు. వాహనాన్ని ఇంటి పక్కనే ఉంచి మరుసటి రోజు ఉదయాన్నే లేచి చూడగా కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టి నిందితుల్ని అరెస్టు చేశారు. అరెస్టులో ప్రతిభ చూపిన వినుకొండ రూరల్ సిఐ ప్రభాకరరావు, ఎస్పై యు.ఉమామహేశ్వరరావు, సిబ్బందికి రివార్డుల కోసం జిల్లా ఎస్పీకి నివేదిస్తామని డిఎస్పీ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

దరఖాస్తు గడువు పెంపు

ప్రజాశక్తి - తాడికొండ : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 2025-26 సంవత్సరానికి గాను ఎంఎస్సి, ఎంటెక్, ఎంబిఏ (ఏబీ), పిహెచ్.డి, ఎంబిఏ (ఏబి) (ఎస్ఎఫ్ఎస్) ప్రోగ్రామ్ సీట్ల భర్తీ కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానించు తేదిని అక్టోబర్ 18వ తేదీ వరకు పొడిగించినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ ఎంవి రమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను సమర్పించి, హార్డ్ కాపీ ను వ్యక్తిగతంగా గాని లేదా పోస్ట్ ద్వారా గాని 22-10-2024 తేదీ సాయంత్రం 4 గంటల్లోపు రిజిస్ట్రార్, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన కార్యాలయంలో అందించాలని, పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయ వెబ్సైట్ www.angrau.ac.inను సందర్శించాలని సూచించారు.

జీవన ఎరువుల వినియోగంతో రసాయనిక ఎరువులు తగ్గించవచ్చు

ప్రజాశక్తి - తెనాలి : జీవన ఎరువుల వినియోగం ద్వారా పంటలలో రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చునని తద్వారా భూసారాన్ని పెంచవచ్చని జిల్లా రిసోర్స్ కమిటీ ఎడిఎ సునీత చెప్పారు. రూరల్ గ్రామం హాఫ్ పేటలో మంగళవారం జీవన ఎరువులు పై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా రిసోర్స్ కమిటీ(డిఆర్సి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎడిఎ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జీవన ఎరువులు నేల సారాన్ని పెంచి, మొక్కలకు పోషకాలు అందించే సూక్ష్మజీవులైన బ్యాక్టీరియా, నీలి ఆకుపచ్చ శైవలాలు, శిలీంద్రాలు కలిగి ఉన్న పదార్థాలని చెప్పారు. వాతావరణంలోని నత్రజనిని స్థిరీకరించి కరగని ఫాస్పేట్ లను కరిగించి మొక్కలకు పోషకాలను అందిస్తాయన్నారు. గాలిలోని నత్రజనిని గ్రహించలేని రూపం నుంచి మొక్కలు ఉపయోగించుకునే రూపంలోకి మార్చి పంటలకు మేలు చేస్తాయన్నారు. జీవన ఎరువులు నేల సహజత్వం కోల్పోకుండా కాపాడతాయని, అధిక ఎరువుల వినియోగ ఖర్చు తగ్గుతుందని చెప్పారు. జీవన ఎరువులలో రకాలు, అవి పని చేసే విధానం, వాటిని రైతులు ఉపయోగించే తీరును ఆమె వివరించారు. రైతులకు జీవన ఎరువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెనాలి ఇన్చార్జి ఎ డి ఎ విజయబాబు, ఎ ఒ సుధీర్ బాబు పాల్గొన్నారు.

మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కమిషనర్ అలీమ్ బాషాతో కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కుంచనపల్లి ఆరోగ్య ఉపకేంద్రం వైద్యులు సంధ్ర నాగేంద్రబాబు

2వ తేదీ వరకు స్వస్థ నారి స్వశక్తి పరివార్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ ఆధ్వర్యంలో ఆరోగ్యకరమైన మహిళలు, బలమైన కుటుంబాల కోసం ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండు వరకు జిల్లా ఆరోగ్య వైద్యశాఖ ఆదేశాల మేరకు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కుంచనపల్లి ఆరోగ్య ఉప కేంద్రం వైద్యులు సంధ్రా నాగేంద్రబాబు తెలిపారు. ఈ మేరకు మంగళవారం మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కమిషనర్ ను కలిసి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

'విజ్ఞాన్' ఆధ్వర్యంలో వ్యవసాయ ప్రదర్శన

ప్రజాశక్తి - తెనాలి

మండలంలోని కొలకలూరు శివాలయం కూడలిలో వడ్లమూడికి చెందిన విజ్ఞాన్ విశ్వవిద్యాలయ వ్యవసాయ సాంకేతిక సంస్థ ఆధ్వర్యంలో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన నిర్వహించగా జిల్లా వ్యవసాయ అధికారి ఎ.నాగేశ్వరరావు ప్రారంభించారు. వ్యవసాయంలో పలు మెలకువలను యూనివర్సిటీ వ్యవసాయ సాంకేతిక సంస్థ కన్వీనర్ డాక్టర్ ఎం.చంద్ర సూర్యారావు, డాక్టర్ ఎన్ హరీష్ వివరించారు. అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ తాతినేని రమేష్ బాబు, విజ్ఞాన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎంపివి రావు, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - మేడికొండూరు

మేడికొండూరు మండల సర్వసభ్య సమావేశము బుధవారం మండల పరిషత్ అధ్యక్షురాలు మన్నవ స్వప్న అధ్యక్షతన నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.డేవిడ్ ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత సమావేశంలో జరిగినటువంటి అభివృద్ధి పనులకు సంబంధించిన తీసుకున్న లక్ష్యాలను ఆయా శాఖల అధికారులు పూర్తి చేశారని సమాచారాన్ని తెలియపరచాలని అన్నారు. ప్రత్యేకంగా ఈ సమావేశంలో గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక అజెండా ఉంటుందని తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచులు ఎంపిటీసీలు తప్పక హాజరు కావాలని కోరారు.

నిధులొచ్చినా గతుకుల రోడ్లే!

(మొదటి పేజీ తరువాయి)

కొల్లిపర ఇసుక రీచ్‌ల నుంచి అధిక లోడుతో టిప్పర్లు, ఇటుక రాయి లోడుతో లారీలు, ట్రాక్టర్లు, ఆర్టీసీ బస్సులు, వివిధ విద్యా సంస్థలకు చెందిన వాహనాలు, కార్లు, ఆటోల తాకిడి అధికం. ఈ మార్గంలో నందివెలుగు నుంచి హాఫ్‌పేట వరకు గతంలో పలుమార్లు రోడ్డు దెబ్బతిన్నా ప్యాచ్ వర్క్ మినహా రోడ్డు నిర్మాణం జరగలేదు. ఇటీవల భారీ వర్షాలకు రోడ్డు తీవ్రంగా దెబ్బతింది. ఎరుకలపూడి అడ్డరోడ్డు వద్ద, కొలకలూరు రైల్వే ఫ్లై ఓవర్ ప్రారంభంలో, కొమ్మమూరు కెనాల్ వంతెన మీద పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. జూబిలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదుట స్కూల్ జోన్ కావడంతో వాహనాల స్పీడ్ తగ్గించేందుకు ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్‌కు ఇరువైపులా రోడ్డు గుంతలు ఏర్పడ్డాయి. స్పీడ్ బ్రేకర్‌కు పక్కనే ఉన్న గుంత వాహన చోదకులకు కనిపించదు. స్పీడ్ బ్రేకర్ ఎక్కించి దిగే క్రమంలో కార్లకు ఆయిల్ సంప్ బలంగా రోడ్డుకు గుద్దుకుని, ఆయిల్ కారిపోయి కారు కదలకుండా నిలిచిపోయిన సందర్భాలు అనేకం.

ఇక ద్విచక్ర వాహనాల విషయానికి వస్తే ప్రమాదం జరగని రోజే ఉండదు. స్కూలు పిల్లలను వాహనాలపై దించే ప్రయత్నం చేసిన తల్లిదండ్రుల వెతలు వర్ణనాతీతం. అదే మార్గంలో మంచినీటి బావి కూడలిలో రోడ్డు పూర్తిగా తెగిపోయింది. నడిరోడ్డుపై పెద్ద గుంత ఏర్పడింది. వాహనాలు మార్జిన్ దిగి వెళ్లే అవకాశం కూడా లేదు. గ్రామంలోని పాత సినిమా హాల్ సెంటర్లో రోడ్డు సగానికి పైగా గుంత పడింది. ద్విచక్ర వాహనాలు ప్రమాదానికి గురైన పరిస్థితిని గమనించిన స్థానికులు, వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు చెక్కలను అడ్డుపెట్టారు. వర్షం పడే సమయంలో కొమ్మమూరు కెనాల్ వంతెన నుంచి కొలకలూరు ప్రధాన కూడలి వరకు రోడ్డు కనిపించే పరిస్థితి ఉండదు. దాదాపు నాలుగు అడుగుల మేర రోడ్డుపై నీరు నిలిచిపోతుంది. ప్రత్యామ్నాయం లేక, వర్షపు నీటిలో రోడ్డు పరిస్థితి తెలియక ప్రయాణికులు నానా అవస్థలకు గురవుతున్నారు. ఇక ఆటో ప్రయాణికుల విషయం చెప్పనవసరం లేదు. కొద్ది ప్రయాణంలో ఒళ్లు గుల్ల కావాల్సిందే. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఒళ్లు గుల్ల కావాల్సిందే..

కొత్త అభిషేక్, ఇంజినీరింగ్ విద్యార్థి, కొలకలూరు

రోడ్డు పరిస్థితి మరి దయనీయంగా ఉంది. ఎక్కడపడితే అక్కడ గోతులు, వర్షం పడితే రోడ్డుపై మోకాలిలోతున నీరు నిలబడుతుంది. రోడ్డుపై ఉన్న గుంతలు కనిపించవు. బైక్‌పై వెళ్లినా, ఇతర ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించినా ఒళ్లు గుల్ల కావాల్సిందే. దీర్ఘకాలికంగా ఇదే పరిస్థితి. గతంలోనే ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లుగా చెప్పినా రోడ్డు మాత్రం వేయలేదు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాణి

కత్తిపీటతో చేయి నరికిన భర్త

ప్రజాశక్తి - మేడికొండూరు

అనుమానం పెనుభూతమై మద్యం మత్తులో ఉన్న భర్త కత్తిపీటతో భార్యపై దాడి చేసి చేయి నరికిన సంఘటన మండలంలోని వెలవర్తిపాడు గ్రామంలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. గ్రామానికి చెందిన దాసరి రాజు తన భార్య రాణి మీద అనుమానం పెంచుకున్నాడు. తరచుగా గొడవ పడేవాడు. సోమవారం ఇంటి నుండి బయటకు వెళ్లిన దాసరి రాజు ఫుటుగా మద్యం సేవించి అర్ధరాత్రి ఇంటికి వచ్చాడు. భార్య నిద్రిస్తున్న సమయంలో ఆమెతో గొడవపడ్డాడు. ఇంట్లో ఉన్న కత్తిపీట తీసుకొని భార్యపై దాడి చేశాడు. చేయి నరికి సంచిలో పెట్టాడు. రాణి గావు కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకొని 108 వాహనం ద్వారా వైద్య చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై మేడికొండూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

డైరెక్టర్లను సన్మానిస్తున్న వల్లభనేని వెంకట్రావు, ఇతరులు

డైరెక్టర్లకు సన్మానం

ప్రజాశక్తి- తాడేపల్లి

విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో ఇటీవల రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మహమ్మద్ ఇబ్రహీం, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా తాడి బోయిన భాస్కర్, రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గుద్దంటి నాగేశ్వర రావు, మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా ఉయ్యాల శ్రీనివాసరావు,షేక్ మస్తాన్ (దుబాయ్) నియమితులయ్యారు. వీరిని మంగళవారం తాడేపల్లి పట్టణ టీడీపీ కార్యాలయంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో పలువురు శాలువాలతో సత్కరించారు. వెంకట్రావు డైరెక్టర్లను శాలువాలతో సత్కరించి బొకేలు అందచేశారు. కార్యక్రమంలో తాడిబోయిన గోపి, డి సుందర్ రావ్, సంజీవరెడ్డి, అద్దంకి మురళి, పట్టణ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధిలో ఎంఎస్ఎంఈలది కీలక పాత్ర

ప్రజాశక్తి- తాడేపల్లి

గుంటూరు కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కమిషనర్ సారథ్యంలో మంగళవారం తాడేపల్లి జోనల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎంఎస్ఎంఈలు రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) దేశ సామాజిక ఆర్థిక వద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. ఉపాధి అవకాశాలను సష్టించడంతో పాటు, దేశంలోని మారుమూల ప్రాంతాలను అభివద్ధి చేయడానికి కూడా ఇవి దోహదం చేస్తాయని వివరించారు . భారతదేశ ప్రభుత్వం ఎంఎస్ఎంఈలు అభివృద్ధి లక్ష్యంగా ర్యాంపు అనే స్కీమును తీసుకురావడం జరిగిందని అన్నారు. ఉద్యం రిజిస్ట్రేషన్లు చేయడం జరిగిందని, ఉద్యం రిజిస్ట్రేషన్ యొక్క ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిడిసిసి ఉండవల్లి శాఖ బ్యాంకు మేనేజర్ మాధవి,సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నిర్వహిస్తున్న పలువురు పాల్గొన్నారు.

రక్షితనీటి పథకాల పరిశీలన

ప్రజాశక్తి - చేబ్రోలు

మంగళవారం గ్రామాల్లో ప్రజలకు అందించే రక్షిత మంచి నీటి పథకం నిర్వహణను ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ పి. శ్రీనివాసరావు పరిశీలించారు. మండల వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా పరిశీలించినట్లు చెప్పారు. ఆయన మాట్లా డుతూ ఎక్కువగా వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. మంచి నీటిపైపులైన్లకు లీకులు, డామేజ్ ఉంటే నీటి కాలుష్యం జరగకుండా సరిదిద్దుకోవాలని సూచించారు. రక్షిత మంచినీటి పథకం నిర్వహణలో రోజు తప్పనిసరిగా ప్రతి ఫిల్లింగ్ ట్యాంకు రెసిడ్యువల్ క్లోరినేషన్ చేసి ప్రజలకు సురక్షితమైన నీరు అందించాలని అన్నారు. నారాకోడూరు, సుద్దపల్లి, శేకూరు గ్రామాల్లో పర్యటించిన ఆయన ఓహెచ్ ఆర్ఎస్ ట్యాంకు పరిసరాలు, బోర్‌వెల్స్ పరిసరాలు, వాటర్ పైప్‌లైన్ లీకులు ఉన్నాయనే మోనన్న కోణంలో వాల్‌పిట్స్ శుభ్రతలను పంచాయతీ సిబ్బంది తో కలిసి కాలినడకన పరిశీలించారు. అనంతరం తాగునీటి పరీక్షలు చేయించి తాగారు. ఆయన వెంట స్వచ్ఛభారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ జి ప్రసాద్ అనుసరించగా పంచాయతీ కార్యదర్శులు ఎస్ కె అజీజ్, జి. శ్రీనివాసరావు, బి.ప్రశాంతి, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వాటర్ ట్యాంక్ ఆపరేటర్లు ఉన్నారు.

నీటిని తాగి నాణ్యతను పరిశీలిస్తున్న ఏఈ శ్రీనివాసరావు

పాతమల్లయపాలెం సొసైటీ అధ్యక్షులుగా కుర్రి సుబ్బారెడ్డి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండల పరిధిలోని పాత మల్లయ పాలెం సొసైటీ అధ్యక్షులుగా కుర్రి సుబ్బారెడ్డి, డైరెక్టర్లుగా నల్లిబోయిన అశ్వినీ, మిట్టనోల సంగీతమ్మ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరావు మాట్లాడుతూ వైసీపీ నాయకులు రైతులను ఆందోళన గురి చేస్తున్నారని దీంతో రైతులు యూరియా అవసరానికి మించి తీసుకొని నిల్వలు పెట్టుకుంటున్నారన్నారు. మండలంలో ప్రత్తి, మిరపతో పాటు ప్రత్యామ్నాయ పంటలు కూడా వేయాలన్నారు. గుంటూరు జిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షులు కళ్ళెం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కోసం ఎక్కువ పోరాటాలు చేసింది ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకులే అన్నారు. జిడిసిసి బ్యాంక్ మేనేజర్ సుధాకర్, సెక్రటరీ బాపతు శ్రీనివాస్ రెడ్డి, మండల కార్యదర్శి జి.శివరామ్ ప్రసాద్, రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కాసు పెంటరెడ్డి, సర్పంచులు కల్లూరి శ్రీవాసరావు, చెంచు లక్ష్మీ, జగన్ మోహన్ రావు,నిమ్మగడ్డ వారి పాలెం సొసైటీ అధ్యక్షులు మల్లం రామకృష్ణ సుబ్బారావు పాల్గొన్నారు.

సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్లను సత్కరిస్తున్న గింజుపల్లి వెంకటేశ్వరావు

నేటి నుంచి స్వస్థ నారీ - స్వశక్తి పరివార్ అభియాన్'

ప్రజాశక్తి- తాడేపల్లి

నేటి నుండి తాడేపల్లిలో స్వస్థనారి - స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రకాష్ నగర్ యుపి హెచ్‌సి డాక్టర్ల బృందం ఎమ్‌టి ఎమ్‌సి కమిషనర్ ఎస్‌కే ఆలింబాష, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు సత్యనారాయణ, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావుకు బ్రోచర్లు అందజేశారు. యూపీహెచ్సీ డ్రైవర్స్ కాలనీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస మంజరి, కుంచనపల్లి యు పి హెచ్‌సి మెడికల్ ఆఫీసర్ సంద్ర నాగేంద్ర బాబు, నిడమర్రు యుపిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హర్షవర్ధన్ పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మంగళగిరి

ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థికి పీ-4 బంగారు కుటుంబంలో భాగంగా టీడీపీ నాయకులు మంగళవారం రూ. 20 వేలు ఆర్థిక సహాయం చేశారు. మంగళగిరి 19వ వార్డుకు చెందిన అందే నాగసాయి స్రవంతికి పీ- 4 పథకం కింద, మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 19వ వార్డు కమిటీ సభ్యుల సహకారంతో విద్యార్థికి సాయం చేశారు. కార్యక్రమంలో కమిషనర్ సహా పలువురు పాల్గొన్నారు.

SUIT SUMMONS
IN THE COURT OF THE HON'BLE
V ADDL.CIVIL JUDGE
(JUNIOR DIVISION):: GUNTUR
OS NO: 1378/ 2019

Between:
Syndicate Bank, Presently Canara Bank, Mangalagiri Road Branch, Guntur Rep.by it's Branch Manager, Guntur ....Plaintiff
And
Sri Angothu Ananda Rao & Another ..... Defendants

To.
D-1: Sri Angothu Ananda Rao, S/o. Venkateswara Rao,R/o.Door No.147, 4th line, Swarnabharathi Nagar, Guntur.

పై నెంబరు దావాలో వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:22-09-2025 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:22-09-2025

సి.నరేంద్రబాబు,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

Before the District Consumer Disputes Redressal Commission : Nellore.
E.A.No. 7 / 2025
C.C.No. 68 / 2024

Shaik Badulla - Petitioner /Complainant
Vs
Shineme, Rep.by its Proprietor, Beside Tulasi Digitals, 4/2, Arundal pet, Guntur, Andhra Pradesh (Guntur Town Police Station Limits.) - Opposite Party.

Notice

To,
Shineme, Rep.by its Proprietor, Beside Tulasi Digitals, 4/2, Arundal pet, Guntur, Andhra Pradesh (Guntur Town Police Station Limits.)

పై నెంబరున పిటిషనర్ / కంప్లయినెంట్ పై తెలిపిన ఫోరం వారు సి.సి.నెం.68/2024 కేసులో తే18-10-2024 దిన ఇచ్చిన ఆర్డర్‌ను అమలు జరుపమని కోరుతూ పై తెలిపిన ఫోరంలో ఇ.ఎ. నెం.7/2025 ను దాఖలు చేసియున్నారు. సదరు ఇ.ఎ.లో మీకు నోటీసు నిమిత్తం **తే29-09-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన ఫోరంలో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎండి.రహీం ఖాన్, ఎం.బి.ఎ., బి.ఎల్.,
పిటిషనర్ / కంప్లయినెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

మహారాజశ్రీ ఒంగోలు 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
యం.వి.ఓ.పి నెం. 234/2022

పఠాన్ మస్తాన్ బి .. పిటిషనర్
వర్సెస్
పూజల కోటేశ్వరరావు వగైరా ... రెస్పాండెంట్లు

To
R2) గుంటుపల్లి వెంకట గాంధీ
తండ్రి రమణయ్య, వయస్సు 58 సంవత్సరాలు,
హిందూ, R/o మాచర్ల టౌన్, గుంటూరు జిల్లా,
లారీ ఓనర్ బేరింగ్ నెంబర్ AP 26Y 3008

పై నెంబర్‌న ఎన్ని పర్యాయములు ఆర్ 2 కు కోర్టు వారి ఉత్తర్వుల మేరకు నోటీసులు పంపినను తీసుకొనక కాలాయాపన చేయుచుండుట చేత మీకు పేపర్ పబ్లికేషన్ నోటీసు జారీ చేయించులాగు తేది 25-09-2025నకు వాయిదా వేసినారు.కావున పైతేదిన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల తెలుపుకొనవలెను లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 16-09-2025

ఇట్లు
కొమ్మనబోయిన పిచ్చయ్య
అడ్వకేట్
గోల్డెన్ టవర్స్, ఒంగోలు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు
IA No : 768/2020
IN
OS No : 556/2020

Between
కేసన బాలకృష్ణ గౌడ్ .... వాది /పిటిషనర్
వర్సెస్
కొనిణిదేన అంజమ్మ మరియు ఇతరులు
.... ప్రతివాది/రెస్పాండెంట్

To
బొమ్మాటి భ్రమరాంబ, భర్త వీరాంజనేయులు,
పోనుగుపాడు గ్రామం, నరసరావుపేట మండలం,
గుంటూరు జిల్లా.

పై దావాలో వాది మీపై మీ తండ్రిగారైన లేట్ కొనిణిదేన రామస్వామి చేసిన బాకీ వసూలు కొరకు మీపై దావా వేసి యున్నారు ఆ దావాలో మీరు మూడవ ప్రతివాది అయియున్నారు అదేవిధంగా IA No : 768/2020 అటాచ్ మెంట్ జడ్జిమెంట్ కొరకు వేసి ఉన్నారు ఆ పిటిషన్ లో మీరు 3 వ రెస్పాండెంట్ అయి ఉన్నారు దావా మరియు పిటిషన్ నోటీసులు మీకు ఎన్నిసార్లు పంపించిన నూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా కోర్టు వారు మీకు నోటీసు జారి చేయమని ఆర్డర్ వేసియున్నారు కావున మీరు తేది:08-10-2025న ఉదయం గం 10.30 నిమిషాలకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
నాగిశెట్టి మోహన్ దాస్
మామిడాల మనోహర్
అడ్వకేట్స్, ఒంగోలు

SUIT SUMMONS
IN THE COURT OF THE HON'BLE
V ADDL.CIVIL JUDGE
(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 946/ 2022

Between:
Syndicate Bank, Presently Canara Bank, Mangalagiri Road Branch, Guntur Rep.by it's Branch Manager, Guntur. ...Plaintiff
And
Sri Kalepalli Vasudeva Rao.. Defendant
To.
Sri Kalepalli Vasudeva Rao, S/o.Satyanarayana Murthy, R/o.Door No. 22-5-51, Siddabathunivari Street, Lalapet, Guntur.

పై నెంబరు దావాలో వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:22-09-2025 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:22-09-2025

సి.నరేంద్రబాబు,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
యం.వి.ఒ.పి.నెం.831/2024

బిట్వీన్:
సయ్యద్ చిన మున్నా .....పిటీషనరు
మరియు
తమనంపల్లి అరుణ్ కుమార్ వగైరాలు....రెస్పాండెంట్లు
టు,
ఆర్-1: తమనంపల్లి అరుణ్ కుమార్, తండ్రి.శ్యామ్ సుందర్, నివాసం.డోర్ నెం.8-340/6/1,సాధిక్ బజార్,పేరేచర్ల గ్రామం,మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా.
ఆర్-2: పొన్నగంటి లక్ష్మి శివలీల,భర్త.వెంకటేశ్వర రావు, నివాసం.డోర్ నెం.5-54/1,తురకపాలెం, పెదపలకలూరు గ్రామం, గుంటూరు (రూరల్ మండలం & జిల్లా)

పై నెంబరు ఒ.పి.లోని పిటీషనరు యాక్సిడెంటులో తనకు తగిలిన దెబ్బలుకు నష్టపరిహారం కొరుచూ దాఖలు చేసిన పిటిషనులో 1&2 రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.29-10-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉదయం 10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:29-10-2025

నాగసూరి హేమ మల్లికార్జునరావు,
పిటీషనరు తరపు అడ్వకేట్,
గుంటూరు, సెల్.8639198472

పేరు మార్పు / సవరణ

నేను కట్టమూరి మాలతి W/o కట్టమూరి అంబేశ్వరరావు, నివాసం: డోర్ నెం. 8-473, వాటర్‌ట్యాంక్ దగ్గర, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా. ప్రస్తుతం నా ఆధార్‌లో నా పేరు కట్టమూరి మాలతి అని తప్పుగా నమోదు కాబడినది. ఇప్పుడు నా పేరు మార్పు/ సవరణ చేయగా **కట్టమూరి లక్ష్మి మాలతి** W/o **కట్టమూరి అంబేశ్వరరావు (KATTAMURI LAKSHMI MALATHI W/o KATTAMURI AMBESWARA RAO)** గా మార్పు చేయటం జరుగుతుంది. కావున నేటి నుండి నా పేరును **కట్టమూరి లక్ష్మి మాలతి**గా పిలవబడును. ఆధార్‌లో మార్పు కొరకు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

కొల్లిపరమండలం, పిడపర్తిపాలెం గ్రామానికి చెందిన బొల్లు హేమలత W/o శివరామయ్య పేరిట పిడపర్రు రెవెన్యూకి చెందిన సర్వే నెం. 336/3లో య. 0-36 సెంట్లు భూమి కొల్లిపర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు నెం. 1284/1988 సం॥ రిజిష్టరు కాబడిన పొలం ఒరిజినల్ దస్తావేజులు జిరాక్స్ నిమిత్తం మండల కేంద్రమైన కొల్లిపర తీసుకొని వెళుతుండగా దారిలో పోయినవి. వెతికినా దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో ఈక్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు.

బొల్లు హేమలత.
సెల్ నెం : **9676447042**

యుటిఎఫ్ 'రణభేరి' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-దాచేపల్లి : విద్యారంగంలో సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తు 'రణభేరి' పోస్టర్‌ను స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. సందర్భంగా జిల్లా కార్యదర్శి వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలవుతున్నా పెండింగ్ బకాయిలు విడుదల చేయలేదని, 12వ పిఆర్సి కమిటీ ఏర్పాటు చేయలేదని అన్నారు. బోధనేతర పనులను తగ్గించాలని, సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్రం నలుమూలల నుండి ఐదు జాతాలు పర్యటిస్తున్నాయని, ఇవన్నీ ఈనెల 25న విజయవాడకు చేరుకుంటాయని, అదేరోజు ఉపాధ్యాయులతో భారీ బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. అందులో భాగంగానే యాత్ర గురువారం పల్నాడు జిల్లాలో చిలకలూరిపేటలో ప్రవేశిస్తుందని, అక్కడి నుండి నరసరావుపేట, నకరికల్లు, పిడుగురాళ్లకు వస్తుందని, పిడుగురాళ్ల జెడ్‌పి పాఠశాల వద్ద నిర్వహించే కార్యక్రమానికి ఉపాధ్యాయులు భారీగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రాజారావు, టి.ఆనంద్‌కుమార్, కోశాధికారి జి.వి.శ్రీనివాసరావు, నాయకులు కె.వి శ్రీనివాస్, మోజెస్, రాంబాబు, కొండలు, కేసానుపల్లి స్కూల్ హెచ్‌ఎం రామకృష్ణారావు పాల్గొన్నారు.

త్వరలో సిఎం వద్దకు తీసుకెళ్తా

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణిస్తున్న ఎపిఆర్‌డిసి విద్యార్థులను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం అభినందించారు. క్రీడాకారులకు తమ ప్రోత్సాహం తప్పకుండా ఉంటుందని, త్వరలోనే సిఎం వద్దకు తీసుకెళ్తానని హామీనిచ్చారు. కాలేజీ అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నయీం భాను, అసిస్టెంట్ ప్రిన్సిపల్ విజయ్‌కుమార్, అధ్యాపకులు వెంకట్రామిరెడ్డి, నాగరాజు, మహ్మద్‌బాష పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఎపిఆర్‌డిసి విద్యార్థులు ఇటీవల పలు పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. యూత్ అండ్ స్పోర్ట్స్ ప్రమోషన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జులైలో నేపాల్లో జరిగిన ఇండో నేపాల్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షి పోటీల్లో ఎన్.హరికృష్ణ లాంగ్ జంప్‌లో, జె.నాగరవీంద్ర 200 మీటర్ల పరుగులో, ఎన్.అంజి నాయక్ 100 మీటర్ల పరుగులో బంగారు పతకాలు సాధించారు. ఈనెల 13వ తేదీన నంద్యాల జిల్లా ఓక్ గ్రామంలో జరిగిన ఇంటర్ జోనల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో బిఎస్సీ రెండో సంవత్సరం విద్యార్థి భరత్‌రెడ్డి బంగారు పతకాన్ని, బీకాం మొదటి సంవత్సరం విద్యార్థి షేక్ నజీర్ వెండి పతకాన్ని సాధించారు.

పులిచింతలకు 1,49,500 క్యూసెక్కులు

ప్రజాశక్తి - రెంటచింతల : మండలంలోని సత్రశాల వద్ద కృష్ణా నదిపై నిర్మించిన నాగార్జున సాగర్ టైల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు నుంచి పులిచింతలకు 1,49,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఎస్‌ఇ వెంకటరమణ తెలిపారు. ప్రాజెక్టుకు ఉన్న 20 క్రస్ట్ గేట్లకు గాను 9 గేట్లను మూడు మీటర్ల వరకు ఎత్తి 1,41000 క్యూసెక్కుల నీరు, రెండు యూనిట్లు ద్వారా విద్యుత్ ఉత్పత్తి అనంతరం 8500 క్యూసెక్కులు మొత్తంగా 1,49,500 క్యూసెక్కులను విడుదల చేస్తున్నట్లు చెప్పారు. సోమవారం అర్ధరాత్రి 12 గంటల వరకు 0.063 ఎంయుల విద్యుత్తు తయారైందని చెప్పారు. ఎగువున ఉన్న నాగార్జున సాగర్ నుంచి 1.50 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందని, ప్రస్తుతం రిజర్వాయర్‌లో 7.080 టీఎంసీల నీరు నిల్వ ఉందని వివరించారు.

టీ కూడా రాని డబ్బులతో భోజనం ఎలా?



- **వడ్డీలకు అప్పులు చేస్తున్నామని మధ్యాహ్న భోజన నిర్వాహకుల ఆవేదన**
- **బిల్లులు పెంచాలని, నెలనెలా కనీస వేతనాలివ్వాలని వేడుకోలు**

ప్రజాశక్తి-చిలకలూరిపేట

బిల్లు మాత్రం సింగల్ టీ కూడా రాదు.. భోజనం మాత్రం మెనూ ప్రకారం పెట్టాలి.. అని మధ్యాహ్న భోజన కార్మికులు నిట్టూరుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కింద ఐదో తరగతి లోపువారైతే ఒక్కొక్కరికి రూ.5.85, ఆరో తరగతి నుండి పదో తరగతి వారికైతే రూ.8.90 చొప్పున నిర్ణయిస్తూ గత ప్రభుత్వం మెనూను రూపొందించింది. ఈ మొత్తంలోనే అన్నం, పులిహోర, పొంగలి, రాగిజావ, గుడ్డు వేపుడు, వివిధ రకాల కూరగాయలతో కూరలు వండిపెట్టాల్సి ఉంది. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు నిధులను గతంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం వాటాగా భరించగా బిజెపి అధికారంలోకి వచ్చాక ఇది 60:40 శాతంగా మారింది. గత వైసిపి ప్రభుత్వం జగనన్న గోరుముద్దగా ఈ పథకాన్ని అమలు చేయగా, కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంగా మార్చింది. అయితే ప్రభుత్వం నిర్ణయించి మెనూకూ, కేటాయిస్తున్న బిల్లుకు పొంతన లేదని, మెనూ ప్రకారం భోజనం పెట్టాలంటే కనీసం రోజుకు రూ.20 అయినా కేటాయించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులు కోరుతున్నారు. వంటాగ్యాస్, కూరగాయలు, పప్పులు, నూనెలు, కారం, ఇతర నిత్యావసరాలు ధరలు భారీగా పెరిగి ఆ భారం మొత్తం తాము మోయాల్సి వస్తోందని వాపోతున్నారు. కంది పప్పు కిలో రూ.120, చింతపండు రూ. 240, ఎండు మిర్చి రూ.250, పచ్చి మిర్చి రూ.120, టమోటా రూ.80 దాదాపు అన్ని కూర గాయల ధరలు రూ.60పైగా ధరలుంటే ప్రభుత్వం నిర్ణయించిన ధరలో మెనూ అమలు ఎలా సాధ్యమని ప్రశ్నిస్తున్నారు.

చిలకలూరిపేట మండలం, పట్టణంలో 88 ప్రభుత్వ పాఠశాలలుండగా వీటిల్లో 120 మంది మధ్యాహ్న భోజన నిర్వాహకులు పనిచేస్తున్నారు. భోజన తయారీ, పిల్లలకు వడ్డనలో సహాయకులుగా మరికొందరు పనిచేస్తున్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.3 వేలు చొప్పున ప్రభుత్వం ఇస్తుండగా తమ చాకిరిని గుర్తించి దీన్ని రూ.10 వేలకు పెంచాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే

అధికంగా ఖర్చు చేసి భోజనాన్ని సమకూరుస్తున్న నిర్వాహకులకు ఐదు నెలలుగా బిల్లులు రాలేదు. దీంతో తాము వడ్డీలకు అప్పులు తెచ్చి విద్యార్థులకు అన్నం పెడుతున్నామని చెబుతున్నారు. కనీసం వంటగ్యాస్ అయినా ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరుతున్నారు. దీనికితోడు ప్రభుత్వాలు మారినప్పుడల్లా తమను తొలగించి అధికార పార్టీకి అనుకూరులను పెట్టుకుంటున్నారని, రాజకీయ వేధింపులూ ఉంటున్నాయని, వీటికి వీల్లేకుండా తమకూ పని భద్రత కల్పించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రతినెలా ఐదో తేదీలోపు వేతనాలు ఇవ్వాలని, సామాజిక భద్రతక కల్పించాలని కోరుతున్నారు. ఎన్ని ఇబ్బందులెదురైనా పిల్లలకు లోటు లేకుండా భోజనం సమకూరుస్తున్న తమను కాదని ప్రైవేటు ఏజెన్సీలకు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను అప్పగించే చర్యలను మానుకోవాలంటున్నారు.

గుంటూరులో అంతర్జాతీయ నాటక మహోత్సవం

వచ్చే ఏడాది ఫిబ్రవరి 6-10 తేదీల్లో నిర్వహణ

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఎం.సురేష్‌బాబు

ప్రజాశక్తి - యడ్లపాడు

గుంటూరులో శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 6 నుండి 10వ తేదీ వరకూ భారతదేశంలోని అతిపెద్ద అంతర్జాతీయ థియేటర్ ఫెస్టివల్ అయిన '25వ భారత్ రంగ్ మహోత్సవ్-2026' భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళనం 'వేదిక' అధ్వర్యంలో జరుగుతుందని వేదిక అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు తెలిపారు. ఈ మేరకు వేదిక సర్వసభ్య సమావేశం యడ్లపాడులోని కార్యాలయంలో మంగళవారం నిర్వహించగా సురేష్‌బాబు మాట్లాడుతూ భారత్ రంగ్ మహోత్సవ్‌లో జాతీయ, అంతర్జాతీయ నాటకాలు 5 రోజులపాటు ఐదు నాటక ప్రదర్శనలు ఉంటాయని, ఈ అంతర్జాతీయ నాటక మహోత్సవంలో ఉభయ రాష్ట్రాల్లోని నాటక రంగ ప్రముఖులు, కళాకారులు, నాటక రంగ అభిమానులు పాల్గొంటారని తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు తెలుగు రాష్ట్రాల కళాకారులు వివిధ కళా రూపాల ప్రదర్శనలు ఇస్తారని, రాష్ట్రంలోని అన్ని కళాపరిషత్‌ల నిర్వాహకులకు, నాటక దర్శకులు, నటులు, రచయితలతో పాటు తెలుగు రాష్ట్రాల నాటిక సమాజాల వారికి ప్రత్యేక ఆహ్వానాలు అందజేస్తామని చెప్పారు. అనేక రంగాల్లో ప్రముఖులుకు ప్రత్యేక ఆహ్వానం అందజేస్తామన్నారు. నాటక రంగంలో ప్రముఖులను సత్కరించాలని భావిస్తున్నామని చెప్పారు.

ఎమ్మెల్యే చెప్పినా పట్టించుకుంటేనా..!

పైపులైన్‌పై విద్యుత్ పోల్ - ముక్కెళ్లపాడులో నాలుగు రోజులుగా నిలిచిన నీటి సరఫరా

ప్రజాశక్తి - వినుకొండ

నూజెండ్ల మండలం ముక్కెళ్లపాడు గ్రామంలో తాగునీటి పైపు లైన్‌పై విద్యుత్ స్తంభం వేయడంతో పైపు పగిలి నీరు వృథాగా పోతున్నాయి. గ్రామానికి తాగునీరు సరఫరా అయ్యే ప్రధాన పైపులైన్ పగిలిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. ఇదంతా జరిగి నాలుగు రోజులవుతున్నా అధికారులెవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. గ్రామంలో 50 ఏళ్ల నాటి విద్యుత్తు స్తంభాలను మార్చి కొత్త వాటిని ఈనెల 11న వేశారు. 12వ తేదీన ఉదయం గ్రామానికి తాగునీటిని విడుదల చేయగా పైల్‌లైన్ పగిలిన విషయం తెలిసింది. ఈ విషయాన్ని విద్యుత్ స్తంభాలు వేయించిన కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లినా, విద్యుత్ శాఖాధికారులకు విన్నవించినా స్పందన లేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఎమ్మెల్యేకు సైతం విన్నవించగా ఆయన పరిష్కారానికి ఆదేశించారని, అయినా మార్పులేదని అంటున్నారు. నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా స్పందించకుంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతోపాటు ఆందోళనకూ పూనుకుంటామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

చిట్టడవిలా జగనన్న కాలనీలు : సిపిఎం

ప్రజాశక్తి - అమరావతి

పేదలకు మండల కేంద్రమైన అమరావతిలో గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చిన జగన్న కాలనీల్లో మౌలిక వసతుల్లేక ఇళ్ల నిర్మాణాలు పడకేశాయని, ఆ ప్రాంతమంతా చిట్టడవిని తలపిస్తోందని సిపిఎం అమరావతి కార్యదర్శి బి.సూరిబాబు అన్నారు. ఆ ప్రాంతాన్ని సిపిఎం నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ శ్లాబ్ పూర్తయిన ఇళ్లల్లోనూ నివాసానికి వీలుగా ఈ ప్రాంతం లేదని, ప్రభుత్వం నుండి నిధులు సరిగా విడుదలవ్వగా కొన్ని ఇళ్ల నిర్మాణం బేస్‌మెంట్ స్థాయిలోనే నిలిచిందని చెప్పారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు నిరుపయోగంగా ఉన్నాయని, తీగలు చోరీకి గురయ్యాయని అన్నారు. తాగునీరు, ఇతర మౌలిక వసతులు లేకపోవడం, ఊరికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉండడం వల్ల రాత్రివేళల్లో రాకపోకలకు ప్రజలు భయపడి ఇక్కడ నివాసానికి ప్రజలు ముందుకు రాలేదని తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. ఈ సమస్యలన్నింటినీ కూటమి ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని, కాలనీ అభివృద్ధికి, సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలనలో సిపిఎం అమరావతి రూరల్ మండల కార్యదర్శి సయ్యద్ మోదీన్‌వలి, పౌలు, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

మట్టి తవ్వకాలతో... ఉండవల్లి కొండ మాయం

- వెంచర్ల మెరకల కోసం సరఫరా
- దుమ్మూ ధూళితో స్థానికుల అవస్థలు
- వర్షం వస్తే ఇళ్లల్లోకి నీరు

ప్రజాశక్తి– తాడేపల్లి

వందల సంవత్సరాల చరిత్ర గల ఉండవల్లి కొండ మాయం కాబోతోంది. అక్రమ మట్టి తవ్వకాలు దీనికి కారణంగా కనబడుతుంది. అయితే మీరు.. లేకపోతే మేము అన్న సంధంగా ఈ విషయంలో అధికార ప్రతిపక్ష పార్టీలు పోటీపడుతున్నాయి. ఉండవల్లి దళితవాడ సమీపంలో కొండను తోలసి మట్టి తవ్వకాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. తవ్వకాలు ఎంతవరకి వెళ్ళాయంటే ఉండవల్లి కొండ మాయమై పెనుమాక కొండను తాకే వరకు వెళ్లాయి. అక్రమ మట్టి తవ్వకాలకు సమీపంలోనే ప్రసిద్ధి చెందిన పురావస్తు శాఖకు సంబంధించి ఉండవల్లి గుహలు ఉన్నాయి. అక్రమ మట్టి తవ్వకాలు ఎటు తిరిగి ఎటు వస్తాయో అని పురావస్తు శాఖ భయాందోళనలో ఉంది. రాత్రి, పగలు తేడా లేకుండా పెద్ద పెద్ద టిప్పర్ల ద్వారా అక్రమం మట్టి తవ్వకాలు, తోలకాలు ఎదేచ్ఛగా కొనసాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపణలు వినవస్తున్నాయి. 24 గంటలు సుమారు 100 లారీలు ద్వారా ద్వారా ఇక్కడ నుండి మట్టి బయటకు వెళుతుంది. ప్రభుత్వానికి రూ 800 రూపాయలు సీనరీ పేరుతో చెల్లిస్తున్నారు. బయట ఒక్కో లారీ రూ10500 కు అమ్మకాలు సాగిస్తున్నారు. మట్టి డిమాండ్ ను బట్టి ఒక్కోసారి రూ 15000 కూడా అమ్ముతున్నారు. తాడేపల్లి ప్రాంతం విజయవాడకు దగ్గరగా ఉండటంతో పెద్ద ఎత్తున అపార్ట్మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీ నిర్మాణాలు జరుగుతున్నాయి. వీటి మెరకల కోసం ఉండవల్లి కొండ మట్టిని (జల్సా) వినియోగిస్తున్నారు. ఒక విధంగా చెప్పాలంటే ఇసుకతో పాటు మట్టి డిమాండ్ కూడా అంతే స్థాయిలో ఉంది. మెల్లెంపూడి సమీపంలో జనసేన నాయకు డు నిర్మాణం గావిస్తున్న వెంచర్కు మట్టితోలకాలు జోరుగా సాగుతు న్నాయి. అదేవిధంగా తాడేపల్లి పట్టణంలో పాత ఐఓసీ వెనుక సుమారు 45 ఎకరాల్లో సాగుతున్న విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీ, అపార్ట్మెంట్ల నిర్మాణానికి సంబంధించి మెరకల కోసం ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యే తమ్ముడు నిర్మాణం చేస్తున్న వాటికి పెద్ద ఎత్తున మట్టి రవాణా జరుగుతుంది. నామ మాత్రంగా ప్రభుత్వానికి రూ 800 చెల్లించి, నెలకు లక్షలు వెనకేసుకుంటున్నారు. మట్టి తవ్వకాల వల్ల వచ్చిన అక్రమార్జనతో ఓ అధికార పార్టీ కార్యకర్త ఇటీవల 20 లారీలకు అధిపతి అయ్యాడు అనే ఆరోపణలు గుప్పు మంటున్నాయి. తాడేపల్లి , ఉండవల్లికి చెందిన చోటా నాయకులు స్థానికంగా మొదలుపెట్టి ఉండవల్లితో పాటు అమరావతి అక్రమ మట్టి తవ్వకాల్లో ఆరితేరిపో యారని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఇటీవల వారిద్దరిని మట్టి తవ్వకాలనుండి పక్కన పెట్టినట్టు సమాచారం. ప్రభుత్వ అనుమతితోనే, ఒక క్రమ పద్ధతి ప్రకారం, నామ మాత్రం సీనరేజీ చెల్లించి సాగుతున్న మట్టి తవ్వకాలు నియోజక వర్గంలో తీవ్ర చర్చ నీయాంశము అయ్యాయి.

ఇళ్లలోకి నీరు : ఉండవల్లి కొండ అక్రమ మట్టితో ల కలవల్ల, వర్షం వస్తే తమ ఇళ్లల్లోకి నీరు ముంచెత్తు తుందని దళితులు అసంతప్తి వ్యక్తం చేస్తు న్నారు. వందల సంవత్స రాలుగా తాత ముత్తాతల నుండి ఇక్కడే నివాసం ఉంటు న్నాం. ఎంత పెద్ద వర్షం వచ్చినా గతంలో కొండ జల్సా, నీరు కిందకి రాకుండా లాగేసేదని చెబుతున్నారు. ప్రస్తుతం తవ్వకాలవల్ల వర్షపు నీరు కొండపై నుండి మెరుపు వేగంతో ఎల్ల మీద పడిపోతు ందని వాపోయారు.

– దుమ్ము ధూళితో అవస్థలు : ఉండవల్లి కొండ మట్టి తవ్వకాల వల్ల, వందల లారీ లు నిత్యం రాకపోకలు సాధించడంతో పెద్ద ఎత్తున దుమ్ము ధూళి ఇళ్లలోకి వస్తుం దని పేదలు అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల కొంత మేర అనారోగ్యాల పాలవుతున్నామని చెబుతున్నారు. ఎవరు అధికారంలో ఉంటే వారు తమకు ఇష్టం వచ్చిన రీతిలో పకతి వనరులను తమ వారికి అనుకూలంగా దోసుకు తింటున్నారని పేదలు చెప్తున్నారు.

– భయంకరమైన శబ్దాలు: కొండ ను తవ్వి పెద్ద ఎత్తున మట్టిని(జల్సా) తరలించడానికి పెద్దపెద్ద ప్రోక్లైనర్లను వినియోగించడంతో పెద్ద పెద్ద శబ్దాలు వస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలో ప్రశాంతంగా నిద్రపోయే పరిస్థితి కూడా లేదని వాపోతున్నారు. ఎవరికి చెప్పాలో అర్థం కాక మిన్నకుండ పోయామని దళితులు తమ అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు.

యానిమేటర్ల ధర్నాలో మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

యానిమేట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి–గుంటూరు

యానిమేటర్లకు మూడు సంవత్సరాల కాలపులమితి రద్దు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరుతూ యానిమేటర్స్ ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో గుంటూరులోని డిఆర్డిఏ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా యానిమేటర్లకు మూడేళ్ల కాల పరిమితి వల్ల ఉద్యోగ భద్రత కరువైందని అన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడు రాజకీయ కారణాలతో తొలగించే సంస్కతి విడనాడాలని కోరారు. యానిమేటర్లు కు బర్రెలు, గొర్రెలు, కోళ్లు, విత్తనాలు అమ్మాలనే టార్గెట్ ను ఉపసంహరించు కోవాలన్నారు. అనేకమంది పేదలకు సొంత ఇళ్ళు కూడా లేని పొదుపు సంఘం సభ్యులకు ఇవి అంటగట్టడం వల్ల లక్షాధికారులు కావడం కన్నా ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని తెలిపారు. తెనాలిలో మినిస్టర్ భార్య యానిమేటర్ల పై అధికార పెత్తనం చెలాఇస్తూ ఇబ్బందులకు గురి చేయడం మానుకోవాలని కోరారు. పేదల అభ్యున్నతి కోసం పనిచేసే యానిమేటర్లకు ప్రమాదం జరిగితే కుటుంబాలకు భరోసా కోసం గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. యానిమెటర్లపై రాజకీయ వేదికలు, అక్రమ తొలగింపులు ఆపాలని కోరారు. ధర్నా అనంతరం డి ఆర్ డి ఏ పి డి కి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమానికి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు శివకుమారి అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షులు పద్మ, జ్యోతి, విజయలక్ష్మి నాయకత్వం వహించారు.

అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి– తాడేపల్లి

ఈనెల 25వ తేదీ నుండి కృష్ణాజిల్లా గొల్లపూడిలో జరుగనున్న అంతర్ జిల్లాల జూనియర్ కబడ్డీ పోటీలకు తాడేపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్, హై స్కూల్‌కు చెందిన ఎం సింధు, కే ఏడుకొండలు ఎన్నికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు మంగళవారం కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ జె ఆరోగ్య దాస్, అడ్మినిస్ట్రేటర్ రెవ ఫాదర్ సుగంధన్, క్యాంప్ ఇంచార్జ్ సెబాస్టియన్, ఏ శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్స్ కె అజయ్ కుమార్, డి సురేష్ అభినందనలు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

287వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి– తాడేపల్లి : చట్ట ప్రకారం తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 287 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను ఏ ఐ ఫ్ టీ యూ న్యూ నాయకుడు కొర్రపాటి ఆదినారాయణ, షైక్ సుభాని, వై సాంబశివరావు, తుపాకుల నాగేశ్వరావు ప్రారంభించారు. దీక్షలలో మహిళలు వై రమాదేవి, ఈ శారమ్మా, డి సువర్ణకుమారి, వి రిబ్కా, యూకాసమ్మ లు కూర్చున్నారు. కార్యక్రమం లో మల్లె గురవయ్య, శివకుమారి, ఇమాంభి, దుర్గాభవాని,నాగమల్లీశ్వరి, సి హెచ్ పిచ్చయ్య, ఇస్మాయిల్, బుట్టి ఏసోబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నన్నపనేని శివాజి

రేపటి చలో విజయవాడను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి – మంగళగిరి

ఆటో కార్మికులకు ప్రత్యా మ్నాయ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ 18న విజయవాడలో ధర్నా, నిరసన ప్రదర్శన జయప్రదం కోరుతూ మంగళవారం మంగళగిరిలో అంబేద్కర్ సెంటర్లో మంగళవారం వాహన మిత్ర, ఆటో, క్యాబ్, టాటా మ్యాజిక్, గూడ్స్ ఆటో కార్మిక సంఘాలు సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగాఆటో యూనియన్ మంగళగిరి నియోజకవర్గం కార్యదర్శి తన్నీరు శ్రీరాములు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ మాట్లాడారు. రాష్ట్రంలో స్వయం ఉపాధి పొందుతున్న 10 లక్షల మంది కార్మికులు ఉచిత బస్సు వలన పెద్ద ఎత్తున నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికలముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, జీవో 21 సవరించి అన్ని రకాల ఫీజులు, పెనాల్టీలు తగ్గించాలని డిమండ్ చేశారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి వాహన ఫిట్నెస్ ఏటిఎస్ ఆటోమేటిక్ సెంటర్లు ప్రైవేట్ వాళ్లకి ఇవ్వడాన్ని రద్దు చేసి, వాహన ఫిట్నెస్ పాత పద్ధతి లాగా రవాణా శాఖ నిర్వహించాలని అన్నారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా విజయవాడలో 18వ తేదీ ఉదయం 10 గంటలకుజరిగే ఆటో కార్మికుల ధర్నా భారీ నిరసన ప్రదర్శనలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు కార్యక్ర మంలో యూనియన్ నాయకులు నవీన్ కుమార్, వై ఏడుకొండలు, బి వెంకటేశ్వరరావు, బాల్‌రెడ్డి, రాజా రమేష్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై సంతకాల సేకరణ

ప్రజాశక్తి–పెదనందిపాడు

మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొని ఉన్న స్థానిక సమస్యలు పరిష్కరిం చా లని సి.పి.ఎం పెదనంది పాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు ప్రభుత్వ అధికారులను కోరారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో నాగులపాడు, పెదనందిపాడు, వరగాని గ్రామాలలో సమస్యలపై ప్రజలతో మాట్లాడుతూ, సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాలలో మురుగునీటి సమస్య తీవ్రంగా ఉందని, నాగులపాడు, వరగాని,పెదనందిపాడు గ్రామాలలో వాడుక నీరు మురుగు వాసన వస్తున్నాయి అన్నారు. ఇళ్ల స్థలాలు , రేషన్ కార్డులు,ఆరోగ్య శ్రీ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇవ్వాలని, రోడ్ల సమస్యలు అన్ని గ్రామాలలో ఉన్నాయని అన్నారు. నాగులపాడు చెంచుల కాలనీలో మంచినీటి సమస్య ఉన్నదని, పరిష్కారం కోసం మంచి నీటి ట్యాంకు నిర్మిస్తామని సుదీర్ఘకాలంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు హామీ ఇస్తున్నారు తప్ప ఇప్పటివరకు ట్యాంక్ నిర్మించలేదని అన్నారు. నాగులపాడు గ్రామంలో చెరువు పాడైపోయి నీరు దుర్వాసన వస్తుందని గ్రామస్తులు తెలిపారన్నారు. వరగాని ఎస్సీలకు స్మశానవాటిక సమస్య ఉన్నదని, వారికి మరొక ఎకరం స్థలం కేటాయించాలని కోరారు. పెదనంది పాడులోని నల్లమడ వాగు మీద నివసిస్తున్న ఎస్టీలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. పొగాకు రైతుల వద్ద ఉన్న పొగాకును పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. రైతులకు యూరియా, డి.ఏ .పి లు అందించాలని కోరారు. సంతకాల సేకరణ అనంతరం నాగులపాడు, పెదనందిపాడు, వరగాని సచివాలయాలలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, సభ్యులు జంపని రామా రావు, ముద్దన వెంకటేశ్వర్లు, పోపూరి సుధీర్ పాల్గొన్నారు.

వరగాని సచివాలయంలో వినతి పత్రం ఇస్తున్న నాయకులు

అభివృద్ధి పనులపై జెసితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అభివృద్ధి పనులను జేసీ, ఎమ్మెల్యే పరిశీలన

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల నియోజకవర్గంలో ఈనెల 20న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఉన్న నేపథ్యంలో మాచర్ల నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులు, పర్యటన ఏర్పాట్లను పల్నాడు జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరేతో కలిసి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం పరిశీలించారు. స్థానిక కస్తూర్బా గాంధీ, టిట్కో ఇళ్లు, మేకల మండి, దేవలమ్మ చెరువు, 7వ మైలు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి అధికారులకు పలుసూచనలు చేశారు. తహశీల్దార్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణు బాబు, పంచాయతీరాజ్ అధికారులు, టిడిపినాయకులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు అందజేత

ప్రజాశక్తి - వెల్దుర్తి

మండల పరిధిలోని సిరిగిరిపాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన స్మార్ట్‌రేషన్ కార్డులను అధికారులు, టిడిపి రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి లబ్ధిదారులకు అంద జేశారు. శివారెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నిరుపేదల సంక్షే మాన్ని దృష్టిలో పెట్టుకొని సూపర్‌సిక్స్ పథకాలను అమ లు చేస్తున్నారని తెలిపారు. రెవిన్యూ అధికారులు వీఆర్వో శ్రీను మహిళలు, టిడిపి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -రాజుపాలెం

టీడీపీ సీనియర్ నేత మండల కాపు సంఘ నాయకులు పులిబండ్ల సాంబశివరావు రాజుపాలెం మండల కేంద్రంలో ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు. కూటమి నేతలు,అధికారులు, గ్రామ పెద్దలు జెట్టి కోటేశ్వరరావు, పెద్దింటి శ్రీనివాసరావు, చొక్కా గాలయ్య, లేబాకుల బ్రహ్మయ్య, చొక్కా శ్రీనివాసరావు, చొక్కా బుల్లెబ్బాయి, జలపాటి సోమయ్య, పెమ్మా అంక్మారావు, వాసా నాగేశ్వరరావు, గుడారీ గంగా రావు, తోట సుభాష్, దూడుకు శ్రీనివాసరావు, విఆర్వో నాగలక్ష్మి,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది కార్యక్రమం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మాదల, ఇరుకుపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీధర్ రెడ్డి పాల్గొని గ్రామాలలోని వరి పొలాలను సందర్శించారు. ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం వరినాటు 15నుండి 30రోజుల దశలో ఉన్నదనీ, పంటకు కావలసిన మోతాదులో మాత్రమే నత్రజని ఎరువులను వినియోగించాలన్నారు. వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని గోకనకొండ, నాగులవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా మండల వ్యవసాయాధికారి జి.వరలక్ష్మి మాట్లాడుతూ రైతు సోదరులు వరి నారుమడి పీకే వారం ముందు కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు సెంటుకి 160 గ్రాములు పలుచగా నీరు పెట్టి చల్లాలని తద్వారా నాటిన 30 రోజుల వరకు చీడపీడల ఉధతి అరికట్టవచ్చని తెలిపారు. రైతులు అవసరం మేరకే యూరియా మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ ఆరిఫ్, చాందిని రైతులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం మధ్యాహ్నం 3గంటలకు ఇంచార్జ్ మండల అధ్యక్షులు పరిమిళ మనీషా అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఫణికుమార్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరు అవుతారని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, ఎంపిటీసీలు సమావేశానికి హాజరుకావాలని తెలిపారు.

'కోడెల' కాంస్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నవ్యాంధ్రప్రదేశ్ తొలి స్పీకర్ స్వర్గీయ డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు 6వ వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు నియోజక వర్గంలోని పలు ప్రాంతాలలోని కోడెల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ కోడెల శివప్రసాదరావు పల్నాటి పులిగా పేరు పొంది ప్రజల గుండెల్లో కొలువయ్యారన్నారు. ఆయన హయాంలో నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాలలో జరిగిన అభివృద్ధి,సేవా, సామాజిక కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచి పోతాయన్నారు. టిడిపి నాయకులు కడియాల రమేష్, కొల్లి బ్రహ్మయ్య, వడ్లమూడి వెంకటకిషోర్, గుత్తా అంకమ్మ చౌదరి, వాసిరెడ్డి రవి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నరసరావుపేట పట్టణంలోని డాక్టర్ కోడెల శివరామ కృష్ణ క్యాంపు కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 900మందికి పైగా పేదలకు బిపి, షుగర్, థైరాయిడ్, జలుబు, దగ్గు, జ్వరం వంటి సాధారణ వ్యాధులతో పాటు గుండె, ఊపిరితిత్తులు, కంటి వైద్యపరీక్షలు నిర్వ హించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కళ్ళ జోళ్ళు అవసరమైన వారికి కళ్ళ జోళ్ళు పంపిణీ చేశారు. భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ బొడ్డపాటి పేరయ్య, టిడిపి నాయకులు కొమ్మాలపాటి ప్రభాకర్, ఎం. రవి, కష్ణ,ముప్పాళ్ల బుజ్జి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

పల్నాడు ప్రాంతంపై చెరగని సంతకం కోడెల ప్రస్థానమని కొనియాడారు. కోడెల 6వవర్ధంతి సందర్భంగా వినుకొండ నరసరావుపేట రోడ్డులోని ఎన్నెస్పీ మైదానం వద్ద ఏర్పాటు చేసిన కోడెల శివప్రసాదరావు కాంస్య విగ్రహావిష్కరణ చేశారు. ఎంపీలావు శ్రీకష్ణదేవరాయలు, రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారు మహమ్మద్ షరీఫ్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్, తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడెల శివరామ్‌తో కలిసి ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు.

విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యేలు, టిడిపి నాయకులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పల్నాడు ప్రాంత అభివృద్ధికి డాక్టర్ కోడెల శివప్రసాదరావు కృషి చేశారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శివప్రసాదరావు 6వవర్ధంతి సందర్భంగాసత్తెనపల్లి తాలూకా సెంటర్ వద్ద ఉన్న విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి వై.రామ స్వామి, పట్టణ అధ్యక్షులు మస్తాన్‌వలీ, నియోజక వర్గ మహిళా అధ్యక్షులు తోట అంబిక, టిడిపి నాయకులు పుజల వెంకట కోటయ్య పాల్గొన్నారు.

యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్‌కి పురస్కారం

ప్రజాశక్తి-ఈపూరు

యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవలను గుర్తించిన మదర్ సర్వీస్ సొసైటీ వారు తమ ఫౌండేషన్‌కు జాతీయ సేవారత్న పురస్కారం అందించి నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పమిడిపల్లి అనిల్ రాజ్ మంగళవారం తెలిపారు. మదర్‌సర్వీస్ సొసైటీ మూడో వార్షికోత్సవ సందర్భంగా విజయవాడ అక్కినేని కళా కేంద్రంలో నిర్వహించిన వేడుకలలో ఈ అవార్డును అంద జేశారన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన బాలికలు

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రంలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వారధి వార్షికోత్సవ పోటీలకు వివిధ పాఠశాలల నుంచి 28 మంది బాలబాలికలు డిబేటు, వ్యాస రచన పోటీల్లో పాల్గొన్నట్లు ఎంఈఓ-2 శివ నాగే శ్వరరావు తెలిపారు. వీరిలో కేజీబీవీ నుంచి డిబేట్ పోటీలకు శృతి, సౌజన్య, పద్మ లూధరన్ బాలికల ఉన్నత పాఠశాల నుంచి వ్యాసరచన పోటీల్లో ప్రవల్లిక, మరియకుమారి, సరిత నేడు నరసరావుపేటలో శంకర భారతి హైస్కూల్లో నిర్వహించే జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

మహిళల ఆరోగ్యమే లక్ష్యం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్యసేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్' బుధవారం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు అసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెపిచారి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో ప్రసూతి, చిన్న పిల్లలు, కంటి, ఈఎన్టీ, దంత, సైకియాట్రీ, డెర్మటాలజీ వైద్యులు సేవలందిస్తారన్నారు. మహిళలకు హిమోగ్లోబిన్, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, టీబీ స్క్రీనింగ్, గర్భిణీ లకు పరీక్షలు, చిన్నారులకు టీకాలు వేస్తారని చెప్పారు.

ఓజోన్ దినోత్సవం

ప్రజాశక్తి - యడ్లపాడు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారుచోలలో ఓజోన్ దినోత్సవం నిర్వహించారు. హెడ్మాస్టర్ ఎస్. రవి కుమార్, అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా సైన్స్ అధికారి ఎస్.ఎస్ఎంసి ఛైర్మన్ రాజశేఖర్ బోనం అనిత ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. పాఠశాల పూర్వ ప్రధానోపా ధ్యాయులు డాక్టర్.సుగంధరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో గొడుగులు చేత బట్టి విద్యార్థులు, ఉపాధ్యా యులు ఓజోన్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో రాజశేఖర్ మాట్లాడుతూ మన జీవితాలలో సైన్స్ అంతర్భాగంగా మారిపోయింది. వయసుతో సంబంధం లేకుండా సైన్స్ పరికరాలు వాడు తున్నారు. అదే సమయంలో కాలుష్యాన్ని నిర్లక్ష్యం చేయడం మానవాళి వినాశనానికి దారి తీస్తుందన్నారు. పాఠశాల పిఎస్ టీచర్, ఏబి. నారాయణ సుగంధరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి అవగా హన కల్పిస్తే భవిష్యత్తులో కాలుష్య రహిత ప్రపంచాన్ని చూడవచ్చు అన్నారు. అనంతరం డ్రాయింగ్, క్విజ్ పోటీల విజేతలకు ఎస్ఎంసి ఛైర్మన్ బోనం అనిత, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

బస్‌స్టేషన్ల ప్రయివేటీకరణ నిలుపుదల చేయండి : సిఐటియు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక ఏపీఎస్ఆర్టీసీ డిపో వద్ద ఎస్‌డబ్ల్యూఎఫ్ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు యోహాను, టిపిఆం కుమార్ మాట్లాడుతూ ఈనెల 16వ తారీఖు 1979న ఏపీఎస్ ఆర్టీసీలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ ఏర్పడిందన్నారు. యూనియన్ ఏర్పడిన నాటి నుండి కూడా ఐక్యత పోరాటం నినాదంతో కార్మికుల సంక్షేమం, కార్మికుల హక్కుల సాధన, సంస్థ రక్షణ కోసం నిరంతరం కృషి చేసిందన్నారు. ప్రభుత్వంలో విలీనం అనంతరం నెలకొన్న ఉద్యోగుల సమస్యలు ఈనాటికి పరిష్కారం కాలేదనీ, ఆర్టీసీ ఉద్యోగులకు బకాయిలన్నింటినీ వెంటనే చెల్లించాలనీ, తక్షణం ఐఆర్‌ని ప్రకటించి పిఆర్సి కమిటీని వేయాలని డిమాండ్ చేశారు. స్త్రీశక్తి పథకం అమలు అనంతరం నెల కొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలనీ, డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలనీ, బస్సులు, సిబ్బంది సంఖ్యను అవసరాలకి అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి పెరుబోయిన వెంకటేశ్వర్లు

ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న కార్మికులు

మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలకు ఇవ్వాలని విద్యుత్ వలసల పేరుతో బస్‌స్టేషన్‌లో ఆధునికరణ పేరుతో ప్రైవేటీకరణ చర్యలను నిలిపివేయాలని కోరారు. ఫెడరేషన్ ఆర్టీసీ ఉద్యోగాలు ఐక్యం చేసి ఈ ప్రమాదాలను ఎదుర్కొంటోందని ఆర్టీసీ ఉద్యోగులు ఐక్యఉద్యమాలకు సిద్ధం కావాలని సంస్థను ఉద్యోగులను కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. డిపోనాయకులు వీజీ నాయక్, సాంబశివరావు, జిలాని, జీ.వీ. సుబ్బారావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

ఎమ్మెల్యేకి జోన్-3 పంచాయతీ కార్యదర్శుల వినతి

ప్రజాశక్తి - అమరావతి

ఏపీ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పెద కూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్‌కు ఏపీ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రమేష్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు సమయ భావంతో పని లేకుండా ఐవిఆర్ఎస్ కాల్స్ నిర్వహించడం, రాష్ట్రంలోని అన్ని జోన్లలోని పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్లు వచ్చి సంతోషంగా ఉన్నారనీ, జోన్ 3లోని వారికి మాత్రం పలు కేసులు వల్ల ప్రమోషన్లు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ సమస్య ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు సాయం చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల నాయకులు నాగరాజు, సుధాకర్, వెంకట్, శ్రీనివాసరావు,అఫ్జల్, దిలీప్, కిషోర్ రెడ్డి, సత్య, ఖాదర్ బాషా పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వడ్డెర్ల సంక్షేమానికి చేయూత

ప్రజాశక్తి - మాచర్ల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘం కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వరరావును మంగళవారం రాష్ట్ర వడ్డెర వెల్ఫర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, వడ్డెర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటూరులోని కార్యాలయంలో ఈశ్వరరావును కలసి పుష్పగుచ్ఛాన్నిచ్చారు. ఈశ్వరరావు మాట్లాడుతూ వడ్డెర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేయూతనిస్తోందని పేర్కొన్నారు. ఈశ్వరరావును కలసిన వారిలో కొమెరా అనంతరాములు, బత్తుల సతీష్ కుమార్, కొమెర సాంబ ఉన్నారు.

న్యాయవాద వృత్తి గౌరవప్రదమైంది

ప్రజాశక్తి సత్తెనపల్లి టౌన్

న్యాయవాది వృత్తి సమాజంలో గౌరవంతో పాటు బాధ్య తతో కూడుకున్నదని లోక్ జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జె.విజయ్‌కుమార్ అన్నారు. ప్రపంచ న్యాయవాద దినోత్సవాన్ని పురస్క రించుకొని స్థానిక లోక్ జనశక్తి (రామ్ విలాస్) పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వందమంది దోషులు శిక్ష నుండి తప్పించుకున్నా, ఒక్క నిర్దోషికి శిక్ష పడకూడదనే అంశం న్యాయవాద వృత్తిలో కీలకమైం దన్నారు. ప్రతి ఒక్కరికి సరైన న్యాయం అందేలా ప్రతి న్యాయ వాది కృషి చేయటమే న్యాయవాదుల ముందున్న ప్రథమ కర్తవ్యం అన్నారు. యువ న్యాయవాదులు నాగుర్ బాబు, విజయ్ భరత్, రామాంజనేయులు, లాజర్, నావజ్యోతి బాబును సత్కారించారు. కె.రాబర్ట్, మహంకాళి వెంకట్రావు, షైక్ సుభాని పాల్గొన్నారు.

కవి కమలారామ్‌కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ పురస్కారం

ప్రజాశక్తి - వినుకొండ

అంతర్జాతీయ గుర్తింపు పొందిన "మదర్ తెరిస్సా సర్వీసు సొసైటీ సేవా సంస్థ" వారి మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అత్యంత ప్రతిష్టాకరమైన "డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్" జాతీయ అవార్డును రచయిత జి. కమలారామ్ అందుకున్నారు. ఈనెల 15న విజయ వాడలోని అక్కినేని కళావేదికలో జరిగిన అవార్డుల ప్రధా నోత్సవ కార్యక్రమంలో సినీనటి రజిత, సినీనటులు పథ్వీ రాజ్ అవార్డును అందజేశారని 'మదర్‌తెరిసాసేవాసంస్థ' జాతీయ కార్యదర్శి డాక్టర్ మల్లాది ప్రసాద్ రావు తెలిపారు. మదర్ తెరిస్సా సేవా సంస్థ వారికి కమలారామ్ ధన్య వాదాలు తెలిపారు. కవిరత్న కమలారామ్‌ను పలువురు మిత్రులు, కవులు, జనవిజ్ఞానవేదిక నాయకులు జాషువా సమాఖ్య సభ్యులు అభినందనలు తెలియజేశారు.

ముంపు నివారణకు చర్యలేవి..?

భారీ వర్షాలు కురిస్తే రోడ్లపైకి నీళ్లు - లోతట్టు ప్రాంతాలు జలమయం

ప్రజాశక్తి మంగళగిరి

భారీ వర్షాలకు మంగళగిరి ప్రాంతంలో కొన్ని ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి.. రోడ్లపైకి నీళ్లు వస్తున్నాయి... లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి.. గత సంవత్సరం ఆగస్టు నెలలో, ఈ సంవత్సరం ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలు వలన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇబ్బందులు పడిన రోజుల్లో ప్రభుత్వం సహాయక చర్యలు తీసుకొని కొంతవరకు ప్రజలకు అవసరాలు తీరుస్తుంది.

అయితే గతంలో ఎన్నడు లేని విధంగా భారీ వర్షాలు పడినప్పుడు ఎందుకు ముంపుకు గురవుతున్నాయో అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆవేదన ప్రజల్లో వ్యక్తం అవుతుంది. భారీ వర్షాలు పడ్డప్పుడు మంగళగిరి కొండ ప్రాంతం నుండి గౌతమ్ బుద్ధ రోడ్డుకు, మెయిన్ బజార్, పాత కాలనీ, కొప్పురావు కాలనీ ప్రాంతాల ద్వారా మీరు పారుదలవుతుంది. గౌతమ్ బుద్ధ రోడ్డు ఇరు వైపులా ఉన్న డ్రైనేజీ నుండి వర్షపునీరు అంతా గతంలో ఎర్ర చెరువు, నల్ల చెరువులకు నీళ్లు వెళ్ళాయి. 2004 సంవత్సరంలో నల్ల చెరువులో ఆటోనగర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అప్పటినుండి ఆటోనగర్లో నిర్మాణాలు పెరుగుతూ వచ్చాయి. చెరువు కాస్త నిర్మాణాల పెరిగి వర్షాలు పడ్డప్పుడు గౌతమ్ బుద్ధ రోడ్డు మీదకు వస్తున్నాయి. ఎర్ర చెరువులో రాజీవ్‌గృహకల్ప, టిడ్కో నిర్మాణాలు

భారీ వర్షానికి రోడ్లపై చేరిన వర్షం నీరు (ఫైల్)

జరిగాయి. దీంతో చెరువు మేరక ప్రాంతంగా మారి పోయింది. 2009 సంవత్సరంలో మంగళగిరి పట్టణంలో రూ.32 కోట్ల తో డ్రైనేజీ నిర్మాణం జరిగింది. ఈ నిర్మాణం సక్రమంగా జరగకపోవడం వలన డ్రైనేజీలో నీరుపారుదల గాక రోడ్ల పైకి వస్తున్నాయి. కొండ వాగు కాలువ మెయిన్ బజార్ ఇతర ప్రాంతాల నుండి హుస్సేన్ కట్ట వరకు వస్తున్నాయి. అక్కడనుండి గౌతమ్ బుద్ధ రోడ్ లోని డ్రైనేజీలోకి నీళ్లు మళ్లించడం జరుగుతుంది. అయితే ఇక్కడ గమనించాల్సింది, మురుగు కాలువల్లో, డ్రైనేజీల్లో, మెయిన్ డ్రైన్లో ఎప్పటికప్పుడు సీల్ట్ తీయడం లేదు. అందువల్ల వర్షం పడ్డప్పుడు నీళ్లు పొర్లి రోడ్లపైకి వస్తున్నాయి. పైనుంచి వచ్చే నీళ్లన్నీ ఎన్నారై హాస్పటల్ వద్ద ఉన్న పంట కాలువ ద్వారా రత్నాల చెరువు సమీపంలోని మురుగు కాలువ లోకి నీళ్లు పోవాల్సి ఉంది. అయితే ఎన్నారై దగ్గర పైనుంచి వచ్చే నీళ్లన్నీ పారుదలయ్యే వంతెన పెద్దదిగా లేకపోవడం వలన నీళ్లన్నీ రోడ్లపై వర్షం పడ్డప్పుడు వస్తున్నాయి. అదేవిధంగా చిన్న కాకాని దీన దయాల్ కాలనీ నుండి జాతీయ రహదారికి పడమర వైపు ఉన్న పంట పొలాల నీళ్లన్నీ అక్కడికి వచ్చి జాతీయ రహదారి వద్దన కింద దాటి గుంటూరు నల్లాకు పంట కాలువ ద్వారా పారుదల కావలసి ఉంది. ఈ కాలువలు పూడి పోయి ఉన్నాయి. కొండ ప్రాంతం నుండి పాత కాలనీ, ఉప్పు రావు కాలనీ నుండి జాతీయ రహదారి గుండా వంతెనలు గుండా రత్నాల చెరువు చేరతాయి అక్కడ నుండి మురుగు కాలువకు నీళ్లు పోవాల్సి ఉంది. అయితే జాతీయ రహదారి వంతెనల వద్ద పూడికలు తీయకపోవడం వలన నీరు నిలిచిపోతున్నాయి. రత్నాల చెరువు కూడా ముంపు గురవుతుంది. నీళ్లు పోవడానికి తాత్కాలిక చర్యలు చేపడుతున్నారు. పూర్తి స్థాయిలో శాశ్వత పరిష్కారం దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

గుంటూరులో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు

ఘనంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 47వ ఆవిర్భావ దినోత్సవం గుంటూరు బస్టాండ్ వద్ద నిర్వహించారు. సంఘ పతాకాన్ని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యతా పోరాటం నినాదంతో 1979లో ఆవిర్భవించిన ఫెడరేషన్ ఐక్య ఉద్యమాలకు నాయకత్వం వహించిందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసి ఓఆర్ బాగా పెరిగిందని, పెరిగిన రద్దీకి అనుగుణంగా ఆర్టీసి బస్సులను పెంచాలని, రిక్రూట్‌మెంట్ జరపాలని, విద్యుత్ బస్సులను ఆర్టీసినే నిర్వహించాలని, రిటైర్డ్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న గ్రాట్యుటీ, లీవులు నగదు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ 1, 2 డిపో కార్యదర్శులు ఎంవిఎస్ఆర్ కృష్ణా, ఆర్.శ్రీనివాసరావు, మురళీకృష్ణ, సుబ్బారావు, వివి.రెడ్డి, నాంచారయ్య, మేరీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి కొత్త బస్టాండ్ సెంటర్లో మంగళవారం ఎస్ డబ్ల్యూ ఎఫ్ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిపో ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు కే పాములు ఎస్ డబ్ల్యూ ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల కోసం అనేక పోరాటాలను నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ, టాటా మ్యాజిక్ యూనియన్ నాయకులు కే ఏడుకొండలు, సిఐటియు నాయకులు టి శ్రీరాములు పాల్గొన్నారు.

నేటి నుంచి స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్

ప్రజాశక్తి తెనాలి : ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెనాలి జిల్లా ఉపవైద్యాధికారిణి డాక్టర్ ఇ అన్నపూర్ణ కోరారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తుందని కార్యక్రమం అర్ధమని చెప్పారు. అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లి ఆరోగ్యంగా ఉంటే పిల్లలు ఆరోగ్యం గా పెరుగుతారని, మహిళా శక్తి సమాజ శక్తికి పునాది అవుతుం దన్నారు. డివిజన్ వ్యాప్తంగా జరిగే ఈ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు

కొల్లా వెంకయ్య వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

కామ్రేడ్ కొల్లా వెంకయ్య 27 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కొల్లా వెంకయ్య గ్రంథాలయంలో విద్యార్థులకు శ్రీ శ్రీ గేయాలు, డిబేట్ పోటీలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ కొల్లా రాజమోహన్ రావు తెలియజేశారు. పోటీలలో గెలుపొందిన కాకుమాను ఎన్ జెడ్ పి హెచ్ ఎస్ స్కూలుకు చెందిన జి ప్రవస్తి, అశోక హైస్కూల్ కి చెందిన ఏ హర్షిత, ఎన్ జడ్పీహెచ్ఎస్ కాకుమానుకు చెందిన బి శశ్విత లకు అభినందనలు తెలియజేశారు. బుధవారం కొల్లా వెంకయ్య వర్ధంతి సందర్భంగా పాత బస్టాండ్ సెంటర్ లోని వెంకయ్య విగ్రహం వద్ద నివాళు లు అర్పించడం జరుగు తుందని, అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానం జరుగుతుందని తెలియజేశారు. పోటీల నిర్వహణలో రిటైర్డ్ ప్రొఫెసర్ ఆళ్ల సుబ్బారావు, రిటైర్డ్ హెచ్ఎం మక్కెన జవహర్ రాణి, కొల్లా వెంకయ్య చౌదరి పాల్గొన్నారు.

విజేతలైన విద్యార్థులతో కొల్లా రాజమోహన్‌రావు

నివాళులర్పిస్తున్న హెనీ క్రిస్టీనా, కత్తెర సురేష్‌కుమార్

కత్తెర లలితమ్మకు ఘన నివాళి

ప్రజాశక్తి - చేబ్రోలు

హార్వెస్ట్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు కత్తెర లలితమ్మ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నామని కత్తెర దంపతులు పేర్కొన్నారు. లలితమ్మ జయంతి సందర్భంగా మంగళవారం చేబ్రోలు మండలం గరువుపాలెం, క్వారీ సమీపంలోని హార్వెస్ట్ ఇండియా జూనియర్ కళాశాలలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, హార్వెస్ట్ ఇండియా అధినేత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ మాట్లాడారు. 2026 సంవత్సరం నుండి లలితమ్మ జయంతి రోజున అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధ్యాపకులకు, సిబ్బందికి, ప్రతిభ అవార్డులు ప్రధానం చేస్తామని వెల్లడించారు. ఆమె పేరున ఉపకారవేతనాలు అందజేస్తామని తెలిపారు. లలితమ్మ చేసిన సేవలు మరువరానివని, ఆమె పేద బడుగు, బలహీన వర్గాలు బాధితులు అనాధలకు ఎంతో సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఆమె బాటలో తాము నడుస్తున్నామని వెల్లడించారు. ఆ కె ఎస్ కె విద్యా సంస్థల సీఈవో డాక్టర్ డేవిడ్ యశ్వంత్ , కత్తెర యాష్లీ,హార్వెస్ట్ ఇండియా మేనేజర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు సుద్ధపల్లి నాగరాజు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

25 లోగా ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - తెనాలి : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళాశాలలో నాల్గవ విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కన్వీనర్ రావి చిన్న వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 27 లోగా ఐటిఐ ఎపి జిఒవి. ఇన్ వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. తెనాలి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో, జిల్లాస్థాయి శిక్షణ కేంద్రం గుంటూరులో నమోదు కేంద్రాలలో వెరిఫై చేయించుకోవాలన్నారు. అలా వెరిఫికేషన్ పూర్తి చేయించుకున్న అభ్యర్థులు తెనాలి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈనెల 29న ఉదయం 10 గంటలకు జరిగే కౌన్సిలింగ్ కి హాజరుకావాలని, అలాగే అన్ని ప్రైవేట్ ఐటిఐ కళాశాలలో ఈనెల 30న జరిగే కౌన్సిలింగ్ కి హాజరు కావచ్చు అన్నారు. వివరాలకు 9391402683 నెంబర్ లోగాని, నేరుగా తెనాలి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో గాని సంప్రదించవచ్చునని తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి- తాడేపల్లి : నివాసాల మధ్య అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే, ప్రజలకు అసౌకర్యం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాడేపల్లి సిఐ వీరేంద్రబాబు హెచ్చరించారు. సిఐ ఆదేశాలు మేరకు మంగళవారం తాడేపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని పాత రైల్వే క్వార్టర్స్ పరిసరప్రాంతాలను పోలీసులు పరిశీలించారు. ఇక్కడ గత కొంతకాలంగా రాత్రులు కొంతమంది యువకులు మద్యం సేవించి వివరంగా ఇస్తున్నట్టు స్థానికులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పాడైపోయిన ఈ క్వార్టర్స్ కొంతమంది బ్రోతల్ హౌస్ గా ఉపయోగించుకుంటున్నారని స్థానికులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ తనిఖీ చేపట్టారు.

జాబితాలో ఓట్లు క్రమసంఖ్యలో లేవు

ప్రజాశక్తి -ప్రత్తిపాడు

ఓట్లు క్రమ సంఖ్యలో లేవు వాటిని సరిచేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసరావు అన్నారు. ప్రత్తిపాడు నియోజక వర్గం కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయం లో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో అసిస్టెంట్ ఎలక్షన్ అధికారి సుజాత అధ్యక్షతన మంగళ వారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు పలు సూచనలు చేశారు. ఓట్లు అన్ని కూడా ఒకే ఇంట్లో నివాసం ఉంటున్న వారికి వేరు వేరు వార్డుల్లో ఉన్నాయన్నారు. డోర్ నెంబర్ ఓటర్లను కూడా ఆధార్‌కి అనుసంధానం చేయాలని సూచించారు. పార్టీల నాయకులు తెలిపిన సూచనలు సరి చేస్తామని సుజాత తెలిపారు. ఈ కార్యక్రమం లో కాకుమాను తహసీల్దార్ వెంకట స్వామి సీనియర్ అసిస్టెంటే పి .రవి,తెలుగు దేశం ,వై యస్ ఆర్,సి.పి.ఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కార్మికులతో మాట్లాడుతున్న పల్లె కృష్ణ

కనీస వేతన చట్టం అమలు చేయాలి

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

చాలీ చాలని జీతాలతో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు కనీస వేతన చట్ట ప్రకారం రూ.26వేలు ఇవ్వాలని, సిఐటియు తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం ఎం.టి.ఎం.సి పరిధిలోని కొలను కొండ గ్రామంలో పారిశుధ్య కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న కార్మికులు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో సతమతమవుతున్నారని అన్నారు.వీరికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఆప్కాస్‌లో చేర్చని పారిశుధ్య కార్మికులను వెంటనే ఆప్కాస్ లో చేర్చాలన్నారు. కనీస వేతన చట్ట ప్రకారం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సరైన వేతనం లేకపోతే కార్మికుల కుటుంబాలు గడిచే పరిస్థితి లేదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్య కార్మికుల జీతాలను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల రిటైర్మెంట్ ఏజ్ 65 సంవత్సరాలకు పెంచాలని, వారికి ఇవ్వాల్సిన సబ్బులు, నూనెలు, గ్లౌజులు, చెప్పులు వెంటనే మున్సిపల్ అధికారులు కార్మికులకు అందజేయాలన్నారు. సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. పారిశుధ్య కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులుగా పాపయ్య, ఉపాధ్యక్షులుగా బి బేబీ, కార్యదర్శిగా వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా అంగమ్మ, కోశాధికారిగా కే రాజు ను ఎన్నుకున్నారు.

శతాధిక గ్రంథకర్త కొడాలి గోపాలరావు

ప్రజాశక్తి తెనాలి

శతాధిక నాటక గ్రంథకర్త కొడాలి గోపాల రావు అని, ఆయన రచనలన్నీ జన జీవన స్రవంతి లోంచి పుట్టికొచ్చిన వేనని ప్రముఖ హరికథా భాగవతారిణి బెజ్జంకి నాగమణి అన్నారు. స్థానిక గాంధీనగర్ ఇస్కస్ కార్యాలయంలో నిర్వహిస్తున్న అమర కళాకారుల సంస్మ రణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గోపాల రావుకు నివాళులర్పించారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో నాగమణి వ ాట్లాడుతూ గోపాలరావుతో తన స్వీయ అనుభవాలను పంచుకున్నారు. హరికథ రాయా ల్సిన సందర్భంలో గోపాలరావును సంప్రదించగా రెండు రోజులలోనే కథను అందించగలి గారని చెప్పారు. అధ్యక్షత వహించిన కష్ణ మాట్లాడుతూ గంటల వ్యవధిలో నాటిక, నాటకాన్ని రచించడంలో గోపాలరావు దిట్ట అని కొని యాడారు. కార్యక్రమంలో టి బాలస్వామి, బుర్రకథ గాయకురాలు శివపార్వతి, యామిని, విజయలక్ష్మి పాల్గొన్నారు

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఆర్టీసీ బస్టాండ్‌లో మంగళవారం మంగళగిరి ఆర్టీసీ డిపోలో పనిచేసిన ఉత్తమ ఉద్యోగులకు అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్, ఎండి సిహెచ్ తిరుమల రావు పాల్గొని మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగులుగా పనిచేసిన వారిని అభినందించారు. ఆరుసార్లు 100శాతం క్యూఆర్, జీరో ఫెయిలర్ సాధించినందుకు వారిని అభినందించారు. అందరూ కలిసి స్త్రీ శక్తి స్కీంను బాధ్యతతో స్వీకరించి పనిచేయాలని కోరారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఈ డి చెంగల్ రెడ్డి, అప్పలరాజు , నాగేంద్ర ప్రసాద్, డి పి టి ఓ విమల, సిటిఎం జాన్ సుధాకర్, ఇతర జోనల్ అధికారులు పాల్గొన్నారు. ముందుగా బస్టాండ్, గ్యారేజీలోని అన్ని విభాగాలను తనిఖీలు చేశారు.

బదిలీ అయిన ఎస్‌పి సతీష్‌కుమార్‌కు వీడ్కోలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ఎస్‌పిగా పనిచేసి శ్రీసత్యసాయి జిల్లాకు బదిలీపై వెళ్లిన ఎస్.సతీష్‌కుమార్‌కు మంగళవారం స్థానిక పోలీసు పేరేడ్ గ్రౌండ్స్‌లో అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పేరేడ్ నిర్వహించారు. నూతన ఎస్‌పి వకుల జిందాల్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ వీడ్కోలు సభలో పలువురు అధికారులు మాట్లాడుతూ దాదాపు 14 నెలలు పాటు సతీష్‌కుమార్ జిల్లాలో అందించిన సేవలను కొనియాడారు. తొలుత పోలీసులు సతీష్ కుమార్‌కు గౌరవ వందనం సమర్పించారు.వీడ్కోలు పేరేడ్ నిర్వహించి సతీష్‌కుమార్ దంపతులను వకుల్ జిందాల్, పలువురు అధికారులు ఘనంగా సత్కరించారు. అదనపు ఎస్‌పిలు రమణమూర్తి, రవికుమార్, హనుమంతు, డిఎస్‌పిలు అబ్దుల్ అజీజ్, అరవింద్ తదితరులు హాజరయ్యారు.

గుంటూరులో స్వచ్ఛభారత్ మిషన్ బృందం పర్యటన

ప్రజాశక్తి-గుంటూరు

కమిషనర్‌తో సమావేశమైన స్వచ్ఛ భారత్ బృందం

గుంటూరు నగరంలో ప్రతి ఇంటి నుండి నూరు శాతం చెత్త సేకరణ జరిగేలా 350 ఇళ్లను ఒక మైక్రో ప్యాకెట్‌గా విభజించి పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. రానున్న కాలంలో సెంట్రల్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి మెరుగైన పర్యవేక్షణ చేస్తామన్నారు. స్వచ్ఛ సూపర్ లీగ్ నగరాలలో స్థానం సాధించిన గుంటూరులో చేపట్టిన ఉత్తమ విధానాలను అధ్యయనం చేయడానికి డిల్లీ నుండి వచ్చిన స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతినిధులు లవ్లీ బన్సాల్, అనిరుద్ మార్వా, దీపక్ మంగళవారం కమిషనర్‌ను ఆయన చాంబర్‌లో మాట్లాడారు. స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతినిధులు రెండ్రోజులపాటు నగరంలో పర్యటించి, పారిశుధ్యం ఇతర అంశాలపై అధ్యయనం చేయనున్నారన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, ఎంహెచ్ఓ (ఇంచార్జి) రామారావు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్, పర్యావరణ విద్య నోడల్ అధికారి తిరుపతి రెడ్డి, ఐటిసి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై, కాల్వల్లో చెత్త వేస్తే చర్యలు.. : గుంటూరు నగరంలో చెత్తను రోడ్లమీద, కాల్వల పక్కన, ఖాళీ స్థలాల్లో డంప్ చేయవద్దని, అలా వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ నగరంపాలెం, పాత గుంటూరు, కొత్తపేట తదితర ప్రాంతాల్లో పర్యటించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ప్రజారోగ్య కార్మికులు తప్పనిసరిగా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం చేసేలా శానిటేషన్ కార్యదర్శులు మరింత పర్యవేక్షించాలని ఆదేశించారు.

విజేతలతో ప్రొఫెసర్ బ్రహ్మజీరావు, కాలేజి సెక్రెటరీ

ఓజోన్ పొర పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కాలేజిలో ప్రపంచ ఓజోన్‌డేని పురస్కరించుకొని మంగళవారం ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ అంతర కళాశాలల పరిధిలో వక్తత్వం, పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానోత్సంలో యూనివర్సిటీలో ఎన్విరాన్ మెంటల్ విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ పి.బ్రహ్మజీరావు పాల్గొని మాట్లాడుతూ ఓజోన్ పొర రక్షణ అందరి బాధ్యతని తెలిపారు. మానవులతో సహా సమస్త ప్రాణులు ఆరోగ్యకరంగా ఉండాలంటే ఓజోన్ పొర పరిరక్షణ చాలా అవసరమని చెప్పారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండంట్ కె.వి.బ్రహ్మం మాట్లాడుతూ ఓజోన్ పొర గురించి విద్యార్థులు పూర్తిగా తెలుసుకొని దాని పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ఇచ్చారు. వక్తృత్వంలో టిజెపిఎస్ విద్యార్థిని ఎ.స్వరాజ్య లక్ష్మీ, సిమ్స్ కాలేజి పి. జయశ్రీ, జెకెసి కాలేజి కె.భాగ్యరేఖ, సెయింట్ ఆన్స్ కాలేజి కె.స్రవంతికి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. పోస్టర్ ప్రజంటేషన్‌లో టిజెపిఎస్ నుండి యస్.కె.నజ్నీన్, విజ్ఞాన్ కాలేజి ఎం.అనూష, సెయింట్ ఆన్స్ జి.నవ్యశ్రీ, సిమ్స్ కాలేజి కె.వినయ్‌చరణ్‌లకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.హెచ్.కామేశ్వరశాస్త్రి, వక్ష, రసాయన శాస్త్ర శాఖాధిపతులు పి.ఎన్.ఎల్.చంద్రిక, బి.జ్యోతి, అధ్యాపకులు జమద్ బేగం, వైస్ ప్రిన్సిపాల్ భాను మురళీధర్, ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

టిసిఎస్ పోటీల్లో శ్రీవిజేత విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-గుంటూరు

విజేతలతో స్కూల్ డైరెక్టర్

స్థానిక ఏటి అగ్రహారంలోని శ్రీ విజేత హైస్కూల్ విద్యార్థులకు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నిర్వహిం చిన కాంపి టేటివ్ పరీక్షల్లో సౌత్‌వన్ నుంచి శ్రీవిజేత విద్యార్థులు బహు మతులు సాధించారని స్కూల్ డైరెక్టర్ చెరుకూరి శ్రీహరి తెలిపారు. మంగళవారం పాఠ శాల ఆవరణలో మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. 8వ తరగతి నుండి డి.రమ్య, ఎస్.హాసిని, 7వ తరగతి నుండి ఆర్.లాస్య, 10వ తరగతి నుండి జ్యోతిప్రణవి, 9వ తరగతి నుంచి బి.నాగపృథ్వీ, ఆర్.శ్రావణిని అభినందించారు. కార్యక్రమంలో కోస్టల్ కేర్ హాస్పిటల్ మేనేజింగ్ పార్టనర్ మురళి, డాక్టర్ రిత్వశ్రీ, ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, టిసిఎస్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

రాష్ట్ర ప్రభుత్వం 10 ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానం ద్వారా ప్రైవేట్ వైద్య కళాశాలలుగా మార్చడాన్ని ఉపసంహరించుకోవాలని ప్రముఖ వైద్యులు, ఆంధ్రప్రదేశ్ మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జనచైతన్య వేదిక హాలులో పేదలకు వైద్య విద్య దూరమవాల్సిందేనా? అనే అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. ఈ చర్చాగోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్‌టి రామారావు ప్రైవేటు రంగంలో ఉన్న సిద్ధార్థ మెడికల్ కాలేజీని ప్రభుత్వ రంగంలోకి తీసుకొస్తే, నేడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటుకు అప్పగిస్తున్నారని అన్నారు. దీని వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం అవుతుందని, రిజర్వేషన్లు అమలు కావని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి లోక్‌సభకు ఒక వైద్య కళాశాల ఉండాలనే విధాన నిర్ణయంతో రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు అనుమతిస్తూ 60 శాతం నిధులను కేటాయిస్తే, నేడు చంద్రబాబు నాయుడు సరైన నిధులు లేవనే నెపంతో 10 మెడికల్ కళాశాలలను పి పి పి విధానానికి మార్చటం సరికాదన్నారు. ఈ విధానానికి వ్యతిరేకంగా విద్యార్థి, ప్రజా సంఘాలు, ప్రజలు ఉద్యమించాలన్నారు. లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న 15 ఏళ్లలో ఒక్క ప్రభుత్వ వైద్య కళాశాల కూడా స్థాపించలేదన్నారు. యోగాంధ్ర లాంటి ఈవెంట్లకు వందలాది కోట్లు ఖర్చు చేస్తూ, పేదలకు వైద్యవిద్య, వైద్యం అందించే వైద్య కాలేజీలకు నిధులు లేవని చెప్పటం బాధాకరం అన్నారు. 10 మెడికల్ కళాశాలల్లో 500 ఎకరాల ప్రభుత్వ భూమి, నిర్మాణాలతో కలిపి రూ.2 వేల కోట్లు ఆస్తులను ప్రైవేట్ రంగానికి కట్ట పెట్టాలని చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ న్యాయ విభాగ విశ్రాంత ప్రొఫెసర్ ఎన్.రంగయ్య, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఎ.ఆర్ సుబ్రహ్మణ్యం, వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పి. చైతన్య, ఐఎఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాజరజీ, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి యశ్వంత్, డిబిఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్‌కుమార్ వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండే నైతిక విలువలు అలవర్చుకోవాలి

విశ్వమానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మస్తాన్‌రావు

ప్రజాశక్తి-గుంటూరు

సుందరయ్య నగర్‌లో ట్యూషన్ సెంటర్ ప్రారంభంలో మాట్లాడుతున్న మస్తాన్‌రావు

విశ్వమానవ సంక్షేమ సంఘం సహకారంతో, గుంటూరు చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక స్వర్ణాంధ్ర నగర్, పుచ్చలపల్లి సుందరయ్య నగర్, ప్రగతినగర్, పాతగుంటూరులో ట్యూషన్ సెంటర్లు మంగళవారం ప్రారంభించారు. ఇప్పటి వరకు రెండు తెలుగు రాష్ట్రాలలో 60 ట్యూషన్ సెంటర్లు ప్రారంభించినట్లు విశ్వమానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు బి.మస్తాన్‌రావు, గుంటూరు చిల్డ్రన్స్ క్లబ్ కమిటీ సభ్యులు షేక్.ఖాసిం షహీద్ తెలిపారు. హైదరాబాద్, మెదక్, ఇబ్రహీంపట్నం , యాచారం, వైజాగ్, విజయవాడ, గుంటూరు, చీరాల, ఉయ్యూరులో ఉన్నాయన్నారు. పిల్లలను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్య ఉద్దేశమన్నారు. ట్యూషన్ సెంటర్ల ప్రారంభోత్సవంలో మస్తాన్‌రావు మాట్లాడుతూ సమాజంలో దౌర్జన్యాలు, మోసాలు, లంచగొండితనం వంటివి పెరిగిపోతున్నాయని, విద్యార్థి దశ నుండే నైతిక విలువలు, పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వటం, క్రమశిక్షణ పెంపొందించుకోవాలన్నారు. గాంధీ, నెహ్రూ, పటేల్, శాస్త్రి, ప్రకాశం పంతులు, వావిలాల గోపాల కృష్ణయ్య, రాజేంద్ర ప్రసాద్, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, దామోదరం సంజీవయ్య స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర చదవాలని కోరారు. ప్రపంచ అభివృద్ధికి దోహదం చేసిన ఐన్‌స్టీన్, ఎడిసన్, సివి.రామన్, సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ లాంటి శాస్త్రవేత్తల గురించి తెలుసుకోవాలన్నారు. గాంధీలాగా సత్యాన్ని పలుకుతూ మంచి పౌరులుగా ఎదగాలన్నారు.కార్యక్రమంలో స్వర్ణాంధ్ర నగర్, పుచ్చలపల్లి సుందరయ్య నగర్, ప్రగతి నగర్ పాత గుంటూరు ట్యూషన్ టీచర్లు శిరీష, కె సుజాత, ప్రభు కుమార్, తమిమ్ జానీ మరియు నిర్వాహకులు ఆది నికల్సన్, జి లూథర్ పాల్, పఠాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ జెసిలో సోలార్ యూనిట్ వర్క్‌షాప్

విద్యార్థులకు సోలార్ ప్యానల్స్ గురించి వివరిస్తున్న మదన్‌మోహన్ గౌడ్

ప్రజాశక్తి-గుంటూరు : భవిష్యత్ ప్రధాన శక్తి వనరుగా సౌరశక్తి ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని, విద్యార్థులు ఈ రంగంలో మరిన్ని పరిశోధనలు చేసి నూతన ఆవిష్కరణలు చేయాలని హెచ్ఐఈఈ ఎంపవరింగ్ ఇంజినీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మదన్ మోహన్ గౌడ్ అన్నారు. ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో 'సోలార్ పివి యూనిట్ డిజైన్, ఇన్‌స్టలేషన్ అండ్ మెయింటెనెన్స్' అనే అంశంపై నిర్వహిస్తున్న వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని సౌరశక్తి వినియోగం ప్రాధాన్యత, సోలార్ ప్యానెల్ డిజైన్, ఇన్‌స్టలేషన్ పద్ధతులు, నిర్వహణలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి 300 రోజులపాటు సూర్యకాంతి లభించడం వల్ల దేశం సౌరశక్తి ఉత్పత్తిలో ముందంజలో ఉందని, ప్రపంచంలోనే అతిపెద్ద భద్లా సోలార్ పార్క్ (రాజస్థాన్) భారతదేశంలో ఉందని తెలిపారు. సౌరశక్తి వినియోగాన్ని పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలతో అనేక ప్రాజెక్టులు అమలు చేస్తున్నాయని, దీనివల్ల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ కె.జగదీష్ , సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాధవిపై అసత్య ఆరోపణలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొంత మంది పనిగట్టుకుని అసత్య ఆరోపణలు చేస్తున్నారని టిడిపి కార్పొరేటర్లు పేర్కొన్నారు. మంగళవారం పశ్చిమ నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు వేములపల్లి శ్రీరాం ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, ఈరంటి వరప్రసాద్, మానం పద్మశ్రీ, తెలుకుట్ల హనుమాయమ్మ తదితరులు మాట్లాడుతూ మాధవి భర్త రామచంద్రరావు ఇటీవల గుంటూరులో ప్రముఖ వైద్యుని భూమిని కాజేశారంటూ వచ్చిన వార్తల్లో నిజం లేదన్నారు. గుంటూరులో రూ.6 కోట్ల భూమిని గళ్ళా రామచంద్రరావు కబ్జా చేశారని కొంత మంది కుట్రపూరితంగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. వాస్తవానికి ఆ భూమి 1991 నుంచి 2021 మధ్య పలు దఫాలుగా కొనుగోలు, విక్రయాలు జరిగి, రియల్ ఎస్టేట్ వ్యాపార నిమిత్తం గళ్ళా రామచంద్రరావు కొనుగోలు చేశారని వారు గుర్తు చేశారు. 2024 ఎన్నికల ముందే గత ప్రభుత్వ హయంలో జరిగిన లావాదేవీలను ఇప్పుడు జరిగినట్టు చూపడం సరికాదన్నారు. చట్టబద్ధంగానే గళ్ళా మాధవి, రామచంద్రరావు భూముల క్రయ విక్రయాలు చేస్తుంటారేగాని చట్ట వ్యతిరేకంగా ఎటువంటి కార్యకలాపాలు చేయబోరని తెలిపారు.